ప్రజాశక్తి
ఆదివారం 3 డిసెంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

కొత్తపట్నంలో సముద్రం బాగా ముందుకు రావడంతో పడవలను రోడ్డు వద్దకు చేర్చిన మత్స్యకారులు

'మిచౌంగ్' ముప్పు..!

- దూసుకొస్తున్న తుఫాన్
- బాపట్లలో 2.40 లక్షల ఎకరాల్లో వరిపైరుకు గండం..
- ఆందోళనలో రైతులు

తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో చెరుకుపల్లిలో వరిపైరును కోసేస్తున్న రైతులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లాకు మిచౌంగ్ తుఫాను ముప్పు పొంచి ఉంది.ఈ తుఫాను కారణంగా జిల్లాలో ఆదివారం నుంచి భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. తుఫాను ప్రభావంతో బాపట్ల జిల్లాలోని వేమూరు, రేపల్లె, బాపట్ల వ్యవసాయ డివిజన్‌లతో సాగు చేసిన సుమారు 2 లక్షలా 40 ఎకరాలలో ఉన్న వరి పైరు నీటమునిగే ప్రమాదం ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

దాదాపు వారం రోజుల పాటు వర్షాల ప్రభావం పొంచి ఉన్న నేపథ్యంలో కోతకు వచ్చిన వరి పంటను రైతులు కోల్పోయే పరిస్థితులు తలెత్తాయి. కోతకు వచ్చిన వరి పైరు నేల కొరిగే ప్రమాదం ఉంది. వర్షాల కారణంగా వరి పైరు ఎక్కువ రోజులు నీటిలో ఉంటే ధాన్యం రంగు మారుతుంది. మొలకలు వచ్చే పరిస్థితులున్నాయి. చేతికి పంట వచ్చే దశలో వస్తున్న తుఫాను రాకతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. బాపట్ల తీరానికి 700 కిలోమీటర్ల దూరంలో తుఫాను ఉంది. ఈ నేపథ్యంలో బాపట్ల ప్రాంతంలోనే తుఫాను తీరాన్ని దాటే అవకాశం ఉందని తెలుస్తోంది. గతంలో కూడా బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిన సందర్భాల్లో బాపట్ల లేదా చీరాల తీరాన్నే తాకడం జరిగింది. అందువల్ల బాపట్ల జిల్లా పరిధిలో తీవ్ర గాలులతో కూడిన వర్షాలు ఉండవచ్చని చెబుతున్నారు.

మత్స్యకారులెవరూ వేటకు వెళ్లొద్దు..

తుఫాన్ కోస్తా తీరాన్ని తాకనున్న నేపథ్యంలో మత్స్యకారులు ఎవరూ సముద్రంలోకి వేటకు వెళ్లరాదని కలెక్టర్ పి.రంజిత్‌బాషా శనివారం హెచ్చరికలు జారీ చేశారు. బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిందని, 900 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకతం అయిందని, మూడో తేదీ నుంచి 5వ తేదీ వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ నుంచి అధికారికంగా సమాచారం అందిందన్నారు. సముద్రంలోకి మత్స్యకారులు వెళ్లరాదని, ఇప్పటికే వేటకు వెళ్లి ఉంటే తక్షణమే బయటకు వచ్చేయాలని కలెక్టర్ సూచించారు.

ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ బృందాలు సిద్ధం

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం మరింత బలపడి తీవ్ర తుఫాన్‌గా మారనున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ వకుల్‌జిందాల్ సూచించారు. బాపట్లకు ఈశాన్య దిశలో 710 కిలోమీటర్ల దూరంలో బంగాళాఖాతంలో ఉన్న తీవ్ర వాయుగుండం డిసెంబర్ మూడో తేదీకి తీవ్ర తుఫానుగా మారే ▶ 2లో

'మిచౌంగ్' తుఫాన్ నేపథ్యంలో

4, 5 తేదీల్లో స్కూళ్లకు సెలవు

- ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు
- పంటల నష్ట నివారణకు కృషి
- కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

'మిచౌంగ్' తుఫాన్ నేపథ్యంలో జిల్లాలోని అన్ని పాఠశాలలకు ఈ నెల 4, 5 తేదీలలో సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. నాలుగో తేదీ అర్ధరాత్రి నుంచి ఐదో తేదీ మధ్యాహ్నం వరకు ప్రజలు ఎవరూ ఇళ్ల నుంచి బయటకు రావద్దని ఆయన సూచించారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు జిల్లా స్థాయిలో విపత్తుల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో 24 గంటలూ పనిచేసేలా 1077 నెంబరుతో కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. సచివాలయ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉద్యోగులెవరికీ సెలవులు ఇవ్వకుండా యంత్రాంగం మొత్తాన్ని అప్రమత్తం చేశామని తెలిపారు. ఈ తుఫాను ప్రభావం, వివిధ జిల్లాలలోని పరిస్థితులపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి శనివారం కోస్తా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్, సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా యంత్రాంగం సన్నద్ధమైన తీరును ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి కలెక్టర్ వివరించారు. అనంతరం వివరాలను కలెక్టర్ మీడియాకు ▶ 2లో

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ

గ్యాంగ్‌రేప్ కేసులో

ముగ్గురు నిందితుల అరెస్టు

ఒంగోలు డీఎస్పీ వెల్లడి

సెంట్రల్ జోన్ స్థాపన వేడుకల సభలో మాట్లాడుతున్న శిద్దా సుధీర్

వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి

- ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెంట్రల్ జోన్ చైర్మన్ శిద్ధా సుధీర్ కుమార్
- ఘనంగా సెంట్రల్ జోన్ స్థాపన వేడుకలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రభుత్వానికి, వ్యాపారస్తులకు వేదికగా ఏపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉంటుందని సెంట్రల్ జోన్ చైర్మన్ శిద్ధా వెంకట సుధీర్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వద్ద వ్యాపారుల సమస్యల పరిష్కారానికి ఛాంబర్ ఆఫ్ కామర్స్ కషి చేస్తోందన్నారు. జిఎస్‌టి, ఐటి, పిఎఫ్, ఈఎస్‌ఐ వంటి సమస్యలను పరిష్కరించేందుకు తమ కమిటీ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. స్థానిక హోటల్ కెబి రెసిడెన్సీలో ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ సెంట్రల్ జోన్ స్థాపన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఏపీ ఛాంబర్స్ సెంట్రల్ జోన్ చైర్మన్‌గా శిద్ధా సుధీర్ కుమార్, వైస్ చైర్మన్‌గా బెనర్జీ బి. బత్తినేని బాధ్యతలు స్వీకరించారు. వి.సతీష్‌బాబు ఛాంబర్స్ సెంట్రల్ జోన్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి, వైసిపి రాష్ట్ర నాయకులు శిద్దా రాఘవరావు మాట్లాడుతూ తమ కుమారుడు శిద్దా వెంకట సుధీర్‌కుమార్ ఎపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెంట్రల్ జోన్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. వ్యాపారులు, ప్రభుత్వానికి వారధిగా ఎపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిలుస్తుందన్నారు. వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కార దిశగా కృషి చేయాలన్నారు. సెంట్రల్ జోన్ కమిటీ మరింతగా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. మరో అతిథి ఏపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ పొట్లూరి భాస్కరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య (ఏపీ ఛాంబర్స్), రాష్ట్ర స్థాయి పరిశ్రమల సంస్థలో సుమారు 1,200 మంది కార్పొరేట్ సభ్యులు, 72 అనుబంధ సంఘాలలోని వారు సుమారు 27,000 మంది సభ్యత్వం కలిగి ఉన్నారన్నారు. రాష్ట్రంలో అతిపెద్ద ▶ 2లో

భూమిని కబ్జా చేసి.. బెదిరించినందుకు

వైసిపి కౌన్సిలర్‌పై కేసు

మరో ఇద్దరిపైనా నమోదు చేసిన పోలీసులు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

పొలంలోకి అక్రమంగా ప్రవేశించి.. కంచెను ఏర్పాటు చేసి.. చంపేస్తామని భయభ్రాంతులకు గురిచేసిన వైసిపి కౌన్సిలర్‌పై బాధితుడి ఫిర్యాదు మేరకు మార్కాపురం గ్రామీణ పోలీస్‌స్టేషన్లో పలు సెక్షన్ల కింద కేసు నమోదైంది. ఈయనతో పాటు ఆయన కుటుంబసభ్యులు ఇద్దరిపై కేసు నమోదు చేశారు.

కౌన్సిలర్ సిరాజ్ (ఫైల్)

మండల పరిధిలోని గోగులదిన్నె గ్రామంలోని సర్వేనెంబర్ 75/1లో మూడు ఎకరాల 10 సెంట్లు గల భూమిని మందటి మల్లయ్య పేరిట రెవెన్యూ రికార్డులైన వన్ బి అడంగల్ నందు నమోదై ఉంది. మందటి మల్లయ్య 2021లో మరణించడంతో ఆయన భార్య త్రిపురమ్మ పేరిట వన్ బి అడంగల్‌లో నమోదు చేయాలంటూ కుటుంబ సభ్యులు మార్కాపురం తహశీల్దార్ కార్యాలయంకు అర్జీ దాఖలు చేశారు. అయితే అప్పటి మార్కాపురం తహశీల్దార్‌గా బాధ్యతలు నిర్వహించిన ఎం.విద్యాసాగరుడు తన ఉద్యోగవిరమణకు ఒక్కరోజు ముందే 9వ వార్డు కౌన్సిలర్ మొగల్ సిరాజుతుల్లా బేగ్ కుటుంబసభ్యులైన మొగల్ తునిస్సా బేగం పేరిట ఈ స్థలాన్ని అక్రమంగా ఆన్లైన్‌లో పొందుపరిచారు. దీనిపై సుదీర్ఘకాలం పాటు పోరాటం చేసిన మందటి మల్లయ్య కుమారుడు శివారెడ్డి తమ వద్ద ఉన్న ఆధారాలను జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్, మార్కాపురం ఉప కలెక్టర్ దష్టికి తీసుకుని వెళ్లగా సదురు దస్త్రాలను పరిశీలించిన జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారులు వెంటనే మొగల్ తునిస్సాబేగం పేరును తొలగించి మందటి త్రిపురమ్మ పేరిట అడంగల్ కరెక్షన్ చేయవలసిందిగా ప్రస్తుతం మార్కాపురం తహశీల్దార్ ఎం.మంజునాథరెడ్డికి లిఖితపూర్వక ఆదేశాలు ఇచ్చారు. దీంతో తహశీల్దార్ మంజునాథ్‌రెడ్డి ఆన్‌లైన్ కరెక్షన్ చేపట్టారు. ఈ విషయాన్ని తెలుసుకున్న 9వ వార్డు కౌన్సిలర్ మొగల్ సిరాజుతుల్లా బేగ్ తన అనుచరులను తీసుకొని గోగులదిన్నె గ్రామంలోని సర్వే నెంబర్ 75 బై ఒకటిలో ఉన్న మూడు ఎకరాల 10 సెంట్లు పొలముకు చుట్టూ కంచెను ఏర్పాటుచేశాడు. ఇదెక్కడి న్యాయం అంటూ ▶ 2లో

'మిచౌంగ్' ముప్పు!

(మొదటిపేజీ తరువాయి)

అవకాశం ఉంటుందన్నారు. దీని ప్రభావం బాపట్ల జిల్లాపై ఎక్కువగా చూపే అవకాశం ఉన్నందున సముద్ర తీరం వెంబడి నివసిస్తున్న ప్రజలు పోలీస్, రెవెన్యూ అధికారులు సూచించిన విధంగా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు. ఆపదలో ఉన్న ప్రజలను రక్షించడానికి పోలీస్ శాఖ సిద్ధంగా వుందని సహాయక చర్యలు అందించడానికి ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ బందాలు సిద్ధంగా ఉన్నాయని, అత్యవసర పరిస్థితులలో తక్షణ సహాయం కోసం డయల్ 100, 112 (లేదా) పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8333813228కు సమాచారమివ్వాలని ఎస్పీ ప్రజలకు సూచించారు.

4, 5 తేదీల్లో స్కూళ్లకు సెలవు

(మొదటిపేజీ తరువాయి)

మధ్య ఈ నెల 5వ తేదీన తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపిందన్నారు. తీరాన్ని దాటే సమయంలో గంటలకు 90-105 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని హెచ్చరించటంతో రవాణా, విద్యుత్ సరఫరా వ్యవస్థకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా సంబంధిత శాఖలను అప్రమత్తం చేశామన్నారు. అవసరమైన ప్రొక్లెయిన్లను అందుబాటులో ఉంచామన్నారు. తాగునీటికి ఇబ్బందులు లేకుండా నీటి ట్యాంకులను ముందస్తుగానే నింపి పెట్టుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు. తుఫాన్‌తో జిల్లాలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

తీర, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దష్టి

జాలర్లు సముద్రంలోకి చేపల వేటకు వెళ్లకుండా మత్స్య శాఖ ద్వారా శుక్రవారం రాత్రి నుంచే హెచ్చరికలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మత్స్యకార గ్రామాలలోని స్థానిక పెద్దల సహకారం కూడా తీసుకుని తుఫాను తీవ్రతపై జాలర్లకు విస్తత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. తుఫాన్ తీరానికి సమీపిస్తున్న సమయంలో సముద్ర నీటి మట్టం సుమారు ఒకటిన్నర మీటరు పెరిగే అవకాశం ఉండటంతో లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా స్థానిక ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇందుకోసం తీరప్రాంత మండలాలలో సురక్షితంగా ఉన్న 27 తుఫాన్ షెల్టర్లను వినియోగించు కోబోతున్నట్లు చెప్పారు. వీటిలో కొత్తపట్నం మండలంలో 15 ఉన్నాయన్నారు. తీర ప్రాంత మండలాలతో పాటు సమీప మండలాలలోని ప్రజలకు డిసెంబర్ నెలకు సంబంధించిన రేషన్ సరుకులను యుద్ధ ప్రాతిపదికన అందించేలా చర్యలు చేపట్టామన్నారు. ఒంగోలు నగరంలోని పోతురాజు కాలువ వెంట, ఇతర లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను కూడా ప్రత్యేక షెల్టర్లకు తరలించి తుఫాన్ తీవ్రత తగ్గే వరకు అవసరమైన ఆహారం కూడా అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ శిబిరాల నిర్వహణ, తుఫాన్ సంబంధిత ఖర్చుల కోసం టిఆర్-27లో వినియోగించు కోవడానికి జిల్లాకు ఒక కోటి రూపాయలను ప్రభుత్వం కేటాయించిందన్నారు.

2500 హెక్టార్లలో కోత దశలో వరి

జిల్లాలో 2500 హెక్టార్లలో వరి పంట కోత దశకు వచ్చిందని, నష్ట నివారణపై రైతులకు జాగ్రత్తలు సూచించామని కలెక్టర్ తెలిపారు. సి.ఎస్. నిర్వహించిన సమావేశంలో డిఎం,హెచ్ఒ డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి, ఏపిసిపిడిసిఎల్ ఎస్ఈ కెజివి సత్యనారాయణ, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ. మర్దన్ అలీ, డిపిఒ జివి నారాయణ రెడ్డి, మత్స్యశాఖ జెడి చంద్ర శేఖర్ రెడ్డి, డిటిసి ఆర్.సుశీల, జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్, ఆర్ అండ్ బి. ఎస్ఈ దేవానందం, పంచాయతీరాజ్ ఎస్ఈ కొండయ్య, ఐసిడిఎస్ పీడీ మాధురి, ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ డిడి కాలేషా, ఒంగోలు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

అరాచక పాలనను అంతం చేద్దాం: కందుల

ప్రజాశక్తి-పొదిలి: రాష్ట్రంలో వైసిపి అరాచక పాలనను అంతం చేద్దామని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. శనివారం రాత్రి మండలంలోని కంబాలపాడు గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం పేరుతో సంక్షోభానికి తెరతీశారన్నారు.

వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి

(మొదటిపేజీ తరువాయి)

పరిశ్రమల సంస్థ ఏపీ ఛాంబర్స్ అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్ స్థిరమైన ఆర్థికాభివద్ధితో వాణిజ్యం, పారిశ్రామిక వద్ధిని పెంపొందించడం కోసం కృషి చేస్తుందన్నారు. అనంతరం ఎపి ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెంట్రల్ జోన్ కమిటీ సభ్యులను సన్మానించి సర్టిఫికెట్లను బహూకరించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఎల్.రఘురామ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, కోశాధికారి ఎస్. అక్కయ్య నాయుడు, రాయలసీమ జోన్ ఛైర్మన్ కె.వి. చౌదరి, బోర్డు సభ్యుడు కోటిరావు, ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ చవల, వివిధ జిల్లాలకు చెందిన పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ఏపీ ఛాంబర్స్ సభ్యులు పాల్గొన్నారు.

వైసిపి కౌన్సిలర్‌పై కేసు

(మొదటిపేజీ తరువాయి)

బాధిత కుటుంబ సభ్యులు సదరు ప్రజాప్రతినిధిని అడుగగా 'ఈ పొలం జోలికి వస్తే చంపేస్తాం' అని దుర్భాషలాడుతూ దాడి చేసేందుకు యత్నించాడు. తీవ్ర భయాందోళనకు గురైన మందటి మల్లయ్య కుటుంబం ఎస్పీ మల్లికాగర్గ్‌ను కలిసి తమ సమస్య గురించి వివరించగా స్పందించిన జిల్లా ఎస్పీ ఘటనపై విచారణ జరిపించి బాధ్యులపై కేసు నమోదు చేయాలని మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమ్‌నాయక్‌ను ఆదేశించారు. విచారణ చేపట్టిన మార్కాపురం గ్రామీణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం.వెంకటేశ్వర్ నాయక్ పొలంలో అక్రమంగా ప్రవేశించి.. కంచెను ఏర్పాటు చేసిన మందటి మల్లయ్య కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేసిన కౌన్సిలర్ సిరాజుతుల్లా బేగ్, అతని కుమారుడైన మొగల్ ఇమ్రాన్ అలీ బేగ్, వారి కుటుంబసభ్యురాలిపై శనివారం మార్కాపురం గ్రామీణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు గ్రామీణ ఎస్ఐ వెంకటేశ్వర్ నాయక్ తెలిపారు.

ఆర్థిక సహకారం అందజేస్తున్న శిద్దా రాఘవరావు

జిజిహెచ్‌కు 'శిద్దా' ఆర్థిక సహకారం

ప్రజాశక్తి-ఒంగోలు: జిజిహెచ్, రిమ్స్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ఆర్థిక సహకారం అందజేశారు. శనివారం ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెంట్రల్ జోన్ చైర్మన్‌గా సుధీర్‌బాబు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఒంగోలులో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో శిద్దా రాఘవరావు ద్వారా జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ భగవాన్‌నాయక్, సిఎస్ ఆర్ఎంఒ తిరుమలరావు డొనేషన్‌ను అందు కున్నారు. ఆసుపత్రికి అవసరమైన వీల్ చైర్స్, స్ట్రెక్చర్స్ కోసంగా వితరణ ప్రకటించిన శిద్దా రాఘవరావుకు డాక్టర్ భగవాన్‌నాయక్, డాక్టర్ తిరుమలరావు కృతజ్ఞతలు తెలిపారు. జిజిహెచ్‌లో వేలాది మందికి వైద్యం అందిస్తున్నామని పేర్కొన్నారు.

ఘంటసాల జయంతి ఉత్సవాలు

ప్రజాశక్తి-చీమకుర్తి

గానగంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి ఉత్సవాలు అభయ కళారాధన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక విద్యానికేతన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అభయకళారాధన అధ్యక్షులు మద్దాళి మాధవరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు పాటల పోటీలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు సాయిశ్రీనివాస్ మాట్లాడుతూ ఘంటసాల వెంకటేశ్వరరావు జయంతి ఉత్సవాల సందర్భంగా పాటల పోటీలు నిర్వహించడం అభినందనీయ మన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రవీంద్ర, ఉపాధ్యాయులు కరిచేటి శివయ్య, హరీష్, కోటేశ్వరరావు, భవానీ, శాంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

దావాసమను
అండర్ ఆర్డరు 5 రూల్స్ 1&5 ఆఫ్ సి.పి.సి
కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. NO. 183/2022
షేక్ కూటగుండ్ల మహమ్మద్ రసూల్ ...వాది
మరియు
షేక్ మస్తాన్‌బీ & ఇతరములు ....ప్రతివాదులు
To
D1: షేక్ మస్తాన్‌బీ W/o నాయబ్ రసూల్@కూటా గుండ్ల నాయబ్ రసూల్ D.No : 2-114-3, పాతూరు, కనిగిరి నగర పంచాయతీ & మండలం, ప్రకాశం జిల్లా.
D2: షేక్ నాయబ్ రసూల్ @ కూటాగుండ్ల నాయబ్ రసూల్ S/o లేట్ మస్తాన్ సాహెబ్ @ కూటాగుండ్ల చినమస్తాన్ సాహెబ్, R/o D.No. 2-114-3, పాతూరు, కనిగిరి నగర పంచాయతీ & మండలం, ప్రకాశం జిల్లా.
నోటీసు
పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీరు దావా నోటీసులు పేపర్ ద్వారా జారీ చేయు నిమిత్తం తేదీ : 11-01-2024 కి వాయిదా అయి ఉన్నది. కావున ఆరోజు ఉదయం గం10.30 ని.లకు మీరు కానీ, మీ అడ్వకేట్ ద్వారా కానీ పై కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల ఆరోజు మీ పరోక్షమునందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
// కోర్టు వారి అనుమతితో //
Place : కనిగిరి
Date: 02.12.2024.
ఇట్లు
అన్నపురెడ్డి బాల్‌రెడ్డి,
వాది తరపు న్యాయవాది,
కనిగిరి, ప్రకాశం జిల్లా.
Cell : 9293335550

బీసీలకు తెలుగుదేశం అండ: ఎమ్మెల్యే స్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ

జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత బీసీ రక్షణ చట్టం తెస్తామని కొండేపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం రాత్రి మూలగుంటపాడు గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అనే కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని బీసీ కాలనీకి వెళ్లి బీసీల రక్షణ చట్టం గురించి వివరించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని వివరించారు. పార్లమెంటు లీగల్ సెల్ అధ్యక్షులు సన్నిబోయిన శ్రీనివాసులు నాయుడు శాసనసభ్యులకు ఘన స్వాగతం పలికి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేల్పుల సింగయ్య, కూనపరెడ్డి సుబ్బారావు, మందలపు గాంధీ చౌదరి, ఇమ్మటిశెట్టి రామారావు అంబటి శ్రీను, మల్లికార్జున, గాలి హరిబాబు, కనిగిరి వెంకటేశ్వర్లు, శీలం చంటి తదితరులు పాల్గొన్నారు.

Notice under Section 19 (3) of Provincial Insolvency Act
IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, KANDUKUR
I.P.NO.48/2022
Shaik Sulthan Basha - Petitioner
V/s.
Syed Abdul Rehaman @Imran and others - Respondents
To,
R3. **Syed Salma Parveen,** W/o **Shaik Jaleel,** R/o D.No.9-4-21/B, 9th ward, Boodidapalem, Kandukur Town and Mandal, SPSR Nellore District.
R4. **Syed Jeenath Parveen,** W/o **Asif Basha,** Working as Teacher, Municipal School, R/o near Mosque, Islampeta, 2nd line, Ongole town and District. Prakasam District.
Madam,
Whereas the above petitioner filed above petition before Hon'ble court against you prays the Hon'ble Court adjudicate the 1st respondent as an insolvent and vest the petition schedule property to the official receiver, Ongole for administration, the same stands posted on 06.12.2023 for notice to you.
Hence, you are hereby directed to take this notice and appear before Hon'ble court on the above date at 10.30 A.M., either personally or through your Advocate, otherwise the matter will be heard and determine in your absence.
// By Order //
B.V.Murali Krishna
Advocate for Petitioner

IN THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT CUM XXVI ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.P. NO. 1334 of 2023
Between:
G. Seethamma and others ...Petitioner
And
M.P. NAIDU & others ... Respondents
To,
1. M.P Naidu S/o. M. Penchala Naidu. Aged about Major, Occ: Owner of the Crime Vehicle R/o 8-498, Pandari puram, ongole, prakasham District. A,P-523001 ....Respondent-1
Please take Notice that the above named Petitioner filed above OP against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on 07-12- 2023.at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.
(BY ORDER OF COURT)
M/s. S. RAVI KRISHNA KUMAR,
Advocate
Malakpet, Hyderabad

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఒంగోలు వారి కోర్టులో
EP No : 56/2022
OS No : 53/2017
యాదాల శ్రీనివాసరావు(లేటు) యాదాల లక్ష్మీరాజ్యం మరియు ఇతరులు ..... డిహెచ్ఆర్
మరియు
కొణిదన రామస్వామి(లేటు) మరియు ఇతరులు .... జే.డి.ఆర్
To
కొణిదన అంజమ్మ, భర్త రామస్వామి
కొణి దన జగదీష్, తండ్రి రామస్వామి
కొణిదన భ్రమరాంబిక, తండ్రి రామస్వామి
తెల్లబాడు గ్రామం మద్దిపాడు మండలం ప్రకాశం జిల్లా అను మీ అందరికీ
పై కోర్టు వారు మీకు అనేక పర్యాయములు నోటీసులు పంపియున్నను మీకు జారీ కానందున పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం తేదీ : 08-12-2023 న ఉదయం 10:30 కి మీరు స్వయంగా గాని మీ వకీలు ద్వారా గాని పై కోర్టు ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోనవలెను లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఈ నోటీసు ద్వారా తెలియపరచడమైనది
// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
ఇట్లు
ఒంగోలు **ఉడుతా రవికుమార్**
తేదీ :02-12-2023 **నల్లూరి భవాని**
తాడిపర్తి రత్నసింధు
న్యాయవాదులు, ఒంగోలు

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No.30/2018
in
O.S.No.57/2017
మాగులూరి ఏడుకొండలు ....డి.హెచ్.ఆర్
Vs
వేల్పుల నాగేంద్రం మరియు ఇతరులు.....జె.డి.ఆర్స్
ప్రకటన.
జెడిఆర్స్ 2 to 6.
1. వేల్పుల పద్మ W/o లేట్ ఆంజనేయులు (జె.డి.ఆర్-2)
2. వేల్పుల యశోద D/o లేట్ ఆంజనేయులు (జె.డి.ఆర్-3)
3. వేల్పుల అనూష D/o లేట్ ఆంజనేయులు (జె.డి.ఆర్-4)
4. వేల్పుల కోమలి D/o లేట్ ఆంజనేయులు (జె.డి.ఆర్-5)
5. వేల్పుల కృష్ణ చైతన్య S/o లేట్ ఆంజనేయులు జె.డి.ఆర్-6)
(జె.డి.ఆర్స్ 4 to 6 మైనర్స్ అయినందున రి .బై. వారి తల్లి మరియు గార్డియన్ అయిన రెండవ జె.డి.ఆర్. వేల్పుల పద్మ)
అందరిది ఏల్చూరు గ్రామం, సంతమాగులూరు మండలము, ప్రకాశం జిల్లా (పూర్వం), బాపట్ల జిల్లా, (ప్రస్తుతం)
పై నంబరు అమలు పిటీషన్ లో మీకు సి.పి.సి. ఆర్డరు-21రూల్-66 ప్రకారము ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికి మీరు దురుద్దేశ్య పూర్వక ముగా తీసుకొనక తిరిగి పంపుచున్నందు వలన పై అమలు పిటిషన్ లో మీకు నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టువారు జారీ చేసి మీ హాజరు నిమిత్తం ఈ పిటీషన్ను తేది.14-12-2023 నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదిన ఉదయం గం.10-30 నిమిషములకు పై కోర్టు వారి ఎదుట స్వయము గా గాని వకీల్ ద్వారా గాని హాజరై పై పిటిషన్ లో మీ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేని ఏడల పై పిటిషన్‌ను మీపరోక్షమందు తీర్మానించదరని తెలియజేయడమైనది.
// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //
వజ్రాల అంజిరెడ్డి,
మారం శ్రీనివాసరావు,
తాడికొండ ప్రసాద్‌బాబు.
డి.హెచ్.ఆర్.తరుపు
న్యాయవాదులు,అద్దంకి

హామీలను అమలు చేయని టిడిపి: కుందురు

ప్రజాశక్తి-పొదిలి

2014లో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం సుమారు 600 పేజీల హామీలలో ఏ ఒక్కటీ అమలు చేయలేదని మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని మాదిరెడ్డిపాలెం గ్రామంలో హజరత్ ఉరుసు ఉత్సవంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభలపై నుంచి ఆయన ప్రసంగించారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేని టిడిపి మరోసారి ప్రజలను మోసం చేసేందుకు అలవికాని హామీలు ఇస్తోందని అన్నారు. ఇచ్చిన హామీలను 99 శాతం అమలుపరిచి కుల మత పార్టీలకు రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత వైసిపి ప్రభుత్వం దక్కుతుందన్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

నేడు సీఐటీయూ మండల మహాసభ

పజాశక్తి-కంభం రూరల్

సీఐటీయూ కంభం మండల మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు తోట తిరుపతిరావు కోరారు. స్థానిక బస్టాండ్ సెంటర్లోని ప్రజాసంఘాల కార్యాలయంలో శనివారం సీఐటీయూ మండల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి టీ దానం అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగుల హక్కులు, జీవన ప్రమాణాల పెంపు కోసం నిరంతరం పోరాడుతోందని అన్నారు. కంభంలో సిఐటియు మండల మహాసభ ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక వై జంక్షన్‌లోని ఆది ఆంధ్ర స్కూల్‌లో జరుగుతుందని అందరూ పాల్గొనాలని కోరారు.

బుల్లెట్‌ను ఢీకొట్టిన కారు

- మూడేళ్ల బాలుడు మృతి
- భార్యాభర్తలకు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ జాతీయ రహదారి పరిధిలోని అత్యవసర రన్‌వే ప్రాంతంలోని కనుమళ్ల రోడ్డు సమీపంలో శనివారం నాడు కారు బుల్లెట్‌ను ఢీకొనడంతో బుల్లెట్ మీద ఉన్న భార్యాభర్తలకు తీవ్ర గాయాలు కాగా వాళ్ల మూడు సంవత్సరాల బాబు అక్కడికక్కడే మృతి చెందాడు. శింగరాయకొండకు చెందిన మల్లెబోయిన మనోజు ఆయన భార్య శ్రీలక్ష్మి, వారి కుమారుడు రుత్విక్(3)తో బుల్లెట్ మోటారు సైకిలుపై కనుమళ్లలోని ఓ శుభకార్యం నిమిత్తం వెళ్లి వస్తుండగా వెంకటేశ్వర కళ్యాణ మండపం వద్ద

బాలుడి మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువు

రోడ్డు పడమటి వైపు నుంచి తూర్పు వైపునకు వచ్చే క్రమంలో గుంటూరు వైపు నుంచి నెల్లూరు వైపునకు వెళుతున్న కారు వేగంగా వచ్చి బుల్లెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బుల్లెట్ మీద ఉన్న మనోజ్‌కు రెండు కాళ్లు విరిగిపోగా అతని భార్య శ్రీలక్ష్మికి గాయాలయ్యాయి. బుల్లెట్ మీద ఉన్న వారి కొడుకు రుత్విక్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న హైవే మొబైల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను స్థానిక ప్రైవేటు వైద్యశాల నుంచి ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఒంగోలులోని ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. మూడు సంవత్సరాల బాలుడు రుత్విక్ ప్రమాదంలో మరణించడంతో కుటుంబ సభ్యులు తల్లడిల్లిపోయారు. ఘటన స్థలాన్ని పోలీసులు సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దోపిడీ దొంగల ముఠా అరెస్టు

ప్రజాశక్తి-రేపల్లె

దారిదోపిడీలకు పాల్పడుతున్న నలుగురు దొంగలను పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద ఓ ఆటో, బైక్‌తో పాటు, నగదు, నగలను స్వాధీనపరుచుకొన్నారు. రూరల్ సర్కిల్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దొంగల ముఠాకు సంబంధించిన వివరాలు తెలియజేశారు. డిఎస్పీ కథనం మేరకు.. బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన డిఎల్ యుగంధర్‌రెడ్డి, వీర నగరాజకుమారి, శివారెడ్డి, ఆట్ల మణికంఠరెడ్డిలు చెడు వ్యసనాలకు బానిసలై చైన్ స్నాచింగులకు పాల్పడుతున్నట్లు తెలిపారు. యుగంధర్‌రెడ్డికి కుటుంబ సభ్యులు లేకపోవటంతో ఒంటరిగా జీవిస్తున్నట్లు చెప్పారు. నగరాజకుమారికి భర్త చనిపోవడంతో వంటపనులు చేసుకుంటూ జీవిస్తోందన్నారు. యుగంధర్ రెడ్డి, నగరాజకుమారికి పరిచయం ఏర్పడటం వారికి శివారెడ్డి, మణికంఠ రెడ్డి స్నేహితులు కావటంతో నలుగురు కలిసి ఆటోలో తిరుగుతూ ఒంటరిగా ఉన్న మహిళలను టార్గెట్ చేసి వారి మెడలో ఉన్న బంగారు ఆభరణాలు లాక్కుని పారిపోయేవారని తెలిపారు. ఈ ముఠా సభ్యులపై అడవులదీవి పోలీస్ స్టేషన్లో మూడు కేసులు, చెరుకుపల్లి పీఎస్‌లో రెండు కేసులు, నిజాంపట్నం, భట్టిప్రోలు పీఎస్‌లలో ఒక్కొక్క కేసు నమోదు అయినట్లు చెప్పారు. దొంగిలించిన బంగారు ఆభరణాలను అమ్ముకునేందుకు శనివారం ఆటోలో సంచరిస్తుండగా వలపన్ని పట్టుకున్నట్లు తెలిపారు. వీరివద్ద నుంచి 107.056 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.4 వేల నగదు, స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ముద్దాయిలు ఉపయోగిస్తున్న ఏపీ 39 టికె 6010 నెంబర్ గల ఆటోను, ఏపీ 27 ఏ టి 2625 నెంబర్ గల మోటార్ సైకిల్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. ముద్దాయిలను కోర్టుకు హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు చెప్పారు. కార్యక్రమంలో రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏ శివశంకర్, అడవులదీవి, చెరుకుపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదానాన్ని ప్రారంభించిన బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

స్థానిక అయ్యప్ప స్వామిగుడిలో అయ్యప్ప స్వాములకు మధ్యాహ్నం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానాన్ని చేశారు. ఈ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ముందుగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుడి నిర్వాహకులు మారం శివకోటిరెడ్డి, కొండలు, దేవతి మహనందిలు వారిని ఘనంగా సన్మానించారు. అదే విధంగా సాయంత్రం వారి స్వగృహంలో అయ్యప్పస్వామి అఖండ పడి పూజ

అన్నదానాన్ని ప్రారంభిస్తున్న బూచేపల్లి

మహోత్సవం ఘనంగా జరిగింది. స్వాములతో పాటు పలువురు నాయకులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఓటర్ వెరిఫికేషన్ జాగ్రత్తగా పరిశీలించాలి

ప్రజాశక్తి-వెలిగండ్ల

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశాల మేరకు, టిడిపి కనిగిరి ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశానుసారం వెలిగండ్ల మండలంలో 34 బూత్‌లలో శనివారం ప్రతి పంచాయతీలో బిఎల్‌ఒలు పాల్గొని ఓటర్ వెరిఫికేషన్‌పై జాగ్రత్తగా పరిశీలన చేయాలని మండల టిడిపి అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. చోడవరం కొత్త విషయం

మండలంలోని కంకణంపాడు పంచాయతీలోని 47వ బూత్ ఆయన పరిశీలించారు.

తల్లీ కూతుళ్లకు జడ్జిల నివాళి

బాధిత న్యాయవాదికి పరామర్శ

ప్రజాశక్తి-చెరుకుపల్లి

చెరుకుపల్లి మండలం ఆరుంబాక జాతీయ రహదారి వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన న్యాయవాది కర్రా ప్రతాప్ భార్య విజయకుమారి, కుమార్తె అశ్విత పావనిలకు రేపల్లె కోర్టు జడ్జిలు నివాళులర్పించారు. రేపల్లె ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎల్ జగదీష్ కుమార్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి రూపశ్రీ శనివారం న్యాయవాది ప్రతాప్‌ను పరామర్శించారు. రోడ్డు

న్యాయవాది ప్రతాప్‌ను ఓదారుస్తున్న జడ్జిలు

ప్రమాదంలో ప్రతాప్ భార్య, కుమార్తెను కోల్పోవడం బాధాకరమని వారు పేర్కొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు అందజేత

ప్రజాశక్తి-చీమకుర్తి

ప్రముఖ యువ పారిశ్రామికవేత్త, ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు శిద్దా సుధాకర్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, స్వీట్లు అందజేశారు. శనివారం స్థానిక శిద్దానగర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన

విద్యార్థులకు ప్లేట్లు అందజేస్తున్న శిద్దా సుధాకర్

కార్యక్రమంలో శిద్దా సుధాకర్ దంపతులు మాట్లాడుతూ ప్రతి వివాహ వార్షికోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. విద్యార్థులు దాతల సహకారం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో శిద్దా సుధాకర్ జయభారతి దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో శిద్దా కేశవ్‌అనిరుధ్‌సాయి, శిద్దా ప్రవల్లికశ్రీసాయి, ప్రధానోపాధ్యాయులు యర్రా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పన్నులు సకాలంలో చెల్లించండి: కమిషనర్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్: ప్రజలు నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన ఆస్తి పన్ను, నీటి పన్ను, యూజర్ చార్జీలు సకాలంలో చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు కోరారు. శనివారం స్థానిక లాయర్‌పేట సచివాలయం పరిధిలోని పలు ప్రాంతాల్లో దుకాణదారులు, నివాసితులను కమిషనర్ నేరుగా కలిసి పన్నులకు సంబంధించిన డిమాండ్ నోటీసులను అందజేశారు. నిర్ణీత సమయంలోపు పన్నులు చెల్లిస్తే పన్ను చెల్లింపుదారులకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఎలాంటి అదనపు చార్జీలు ఉండవని కమిషనర్ వివరించారు. ఈ సందర్భంగా పలువురి నుంచి పన్నుల చెల్లింపునకు సంబంధించి చెక్కులను కమిషనర్ స్వీకరించారు. ముందుగా 35వ డివిజన్ సచివాలయాన్ని కమిషనర్ పరిశీలించారు.

బైక్ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

565 జాతీయ రహదారిలో బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం సాయంత్రం మండలంలోని నాగిరెడ్డిపల్లె వద్ద జరిగింది. వివరాలిలా ఉన్నాయి. మార్కాపురం నుంచి పొదిలి వైపు ద్విచక్ర వాహనంపై నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బైరెడ్డి వెంకటరెడ్డి(60) ఇంటి నుంచి పొలానికి వెళుతుండగా ఎస్సీ కాలనీ సమీపంలో బైక్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మోటారు సైకిల్‌పై మల్లిక్ బోపాల్ నుంచి తన స్నేహితులతో కలసి నెల్లూరు వెళ్తుండగా మార్గమధ్యంలో ఈ ప్రమాదం జరగడంతో అతనికి చేయి, కాలికి తీవ్ర గాయాలయ్యాయి. వెంకటరెడ్డి మతదేహాన్ని పొదిలి ప్రభుత్వ వైద్యశాలలో పంచనామా అనంతరం స్వగ్రామైన నాగిరెడ్డిపల్లెకు తీసుకువెళ్లారు. కొనకనమిట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాక్టర్ బోల్తా.. యువకుడు మృతి

ప్రజాశక్తి-పంగులూరు

డ్రైవర్ మద్యం సేవించి ట్రాక్టర్ నడపడంతో, అదుపుతప్పిన ట్రాక్టర్ బోల్తా పడిన ప్రమాదంలో ట్రాక్టర్ కింద పడి ఒక యువకుడు మరణించిన సంఘటన శనివారం ఉదయం రేణింగవరంలో జరిగింది. మండలంలోని అలవలపాడు గ్రామానికి చెందిన ముచ్చు వెంకటేశ్వర్లు కుమారుడు ముచ్చు సాయి(20) ఈ ప్రమాదంలో మరణించాడు. సాయి రేణింగవరం గ్రామంలో ఉన్న పెట్రోల్ బంకులో పనిచేస్తున్నాడు. శుక్రవారం రాత్రి డ్యూటీ చేసిన సాయి, శనివారం ఉదయం అలవలపాడు వెళ్లేందుకు సుబాబుల్ పొట్టు కోసం అలవలపాడు వెళుతున్న ట్రాక్టర్ ఎక్కాడు. ట్రాక్టర్ డ్రైవర్ మద్యం సేవించి ఉండటం వలన, ట్రాక్టర్ అదుపులో లేకుండా అతివేగంగా వెళుతోంది. ట్రాక్టర్ ఫ్లైఓవర్ దాటి సర్వీసు రోడ్లోకి వెళుతుండగా ట్రాక్టర్ బోల్తా పడింది. ఇది గమనించిన సాయి ముందుగానే ట్రాక్టర్ నుంచి కిందికి దూకాడు. కింద పడిన సాయి మీదగా ట్రాక్టర్ ట్రాలీ

పోవటంతో సాయికి కనపడని గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న కొరిశపాడు 108 వాహనం సిబ్బంది క్షతగాత్రుడిని అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి డాక్టర్ల సూచన మేరకు ఒంగోలులోని వెంకటరమణ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ సాయి మరణించాడు. సాయికి ఇంకా పెళ్లి కాలేదు. రేణింగవరం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రాగి తీగ చోరీ

ప్రజాశక్తి-పంగులూరు

మండలంలోని ముప్పవరం గ్రామంలో దొంగలు శుక్రవారం రాత్రి వ్యవసాయ ట్రాన్స్ ఫార్మర్‌ను పగలగొట్టి అందులోని రాగి వైరును తీసుకెళ్లారు. దిమ్మ పైనుంచి ట్రాన్స్‌ఫార్మర్‌ను కింద పడేశారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో రైతులు 15 ఎకరాలు సాగు చేస్తారు. కూరగాయలు, పశువుల మేత, వరి పంటలను సాగు చేస్తారు. ట్రాన్స్‌ఫార్మర్ దొంగలపాలు కావడంతో పంటలకు నీరు అందక ఎండిపోయే ప్రమాదం ఉందని, వర్షాలు కూడా సకాలంలో కురవడం లేదని రైతులు రౌతు రాఘవయ్య, దాసరి వెంకటరావు దాసరి రాముడు తెలిపారు. ఈ మేరకు రేణింగవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ దొంగలను వెంటనే పట్టుకొని శిక్షించాలని, పంటలు ఎండిపోకుండా విద్యుత్ అధికారులు కొత్త ట్రాన్స్‌ఫార్మర్ బిగించాలని కోరారు.

వాహనం ఢీకొని యువకుడు మృతి

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి మండలంలోని కంబాలపాడు, పోతవరం గ్రామాల మధ్యలో ఒంగోలు-కర్నూలు రహదారిపై శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందాడు. హనుమంతునిపాడు మండలం గుడిపాటిపల్లికి చెందిన జక్కుల శివయ్య (శివనాగరాజు) మర్రిచెట్లపాలెంలో నివాసం ఉంటున్నాడు. వారి పెదనాన్నతో కలిసి తర్లుపాడు మండలం రోలుగుంపాడు గ్రామానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది.

కోడిపందేల స్థావరాలపై దాడి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

హనుమంతునిపాడు మండలం పేదదాసళ్లపల్లి గ్రామంలో కోడిపందేల స్థావరాలపై హనుమంతునిపాడు ఎస్ఐ శివ నాగరాజు దాడి చేశారు. కోడిపందేలు వేస్తున్న ఐదుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి పది వేల ఎనిమిది వందల రూపాయలు, ఒక కోడి పుంజును పట్టుకున్నారని తెలిపారు. అదుపులోకి తీసుకున్న వారిని కోర్టుకు హాజరు పరచనున్నట్లు తెలియజేశారు.

శనగ పంటలో జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-దర్శి: రబీలో వేసిన శనగ పంటలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ దుర్గా ప్రసాద్ అన్నారు. అమరావతి నుంచి అందిన సమాచారం ప్రకారం తుఫాను కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. రబీ పంటలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేస్తున్న యుటిఎఫ్ నేతలు

అధ్యక్షులు ఎస్ సమత

ప్రధాన కార్యదర్శి మస్తాన్‌వలి

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

పోరాటాల ద్వారానే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతామని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి యు చెంచయ్య అన్నారు. స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సిపిఎస్ స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన జిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఓపిఎస్ అమలు చేయాలని కోరారు జిఓ 117ను రద్దు చేసి ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తిని తగ్గించి ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని కోరారు. హైస్కూలులో 3, 4, 5తరగతుల విలీనాన్ని ఉప సంహరించుకుని ప్రాథమిక పాఠశాలలు కొనసాగించాలని సూచించారు. అమ్మ ఒడిని ప్రభుత్వ పాఠశాల్లో చదివే విద్యార్థులకే పరిమితం చేయాలని అన్నారు. ఉపాధ్యాయులపై యాప్‌ల ఒత్తిడిని తగ్గించాలని కోరారు. పిఎఫ్, ఏపిజిఎల్ఐ, సరండర్ లీవులు, డిఏ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశానికి షేక్ మస్తాన్‌వలి అధ్యక్షత వహించారు. సమావేశంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పిడపర్తి పేరిరెడ్డిని, పదోన్నతిపై వెళ్ళిన కె నాగేశ్వరరావు, స్నేహలతను సత్కరించారు. అనంతరం గౌరవాధ్యక్షులుగా పేర్ని సత్యనారాయణ, అధ్యక్షులుగా ఎస్ సమత, సహ అధ్యక్షులుగా ఏ శ్రీమన్నారాయణ, ఎం శాంతిప్రియ, ప్రధాన కార్యదర్శిగా షేక్ మస్తాన్‌వలి, కోశాధికారిగా ఎం మాధవ, జిల్లా కౌన్సిలర్స్‌గా కెఎం విజయకుమారి, పి చంద్రారెడ్డి, సిహెచ్ శివరామకృష్ణ, కార్యదర్శులుగా కెజెఆర్ కుమారి, టి శ్రీనివాసరావు, కె వీరారెడ్డి, ఎం శ్రీనివాసులు, వివి సుబ్బారావు, వివిధ కమిటీల కన్వీనర్స్‌గా కె సురేష్, జె అనిత, పి పావని, ఎస్ పద్మావతి, జె గోపికృష్ణ, కె పుష్పావతి, కె సునీల్ కుమార్, వి సుబ్బారావు ఎన్నికయ్యారు.

చిన్నగంజాం : యూటీఎఫ్ మండల నూతన కార్యవర్గం శనివారం ఎన్నుకున్నారు. స్థానిక జెడ్‌పి బాలికల ఉన్నత పాఠశాల జరిగిన సమావేశంలో అధ్యక్షులుగా మెట్టు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా షేక్ నాయబ్ రసూల్ ఎన్నికయ్యారు.

ప్రధాన కార్యదర్శి రసూల్

అధ్యక్షులు శ్రీనివాసరావు

యుటిఎఫ్ కౌన్సిల్ సమావేశానికి అలంకరణలు

యుటిఎఫ్ సమావేశానికి సిద్ధం

ప్రజాశక్తి - రేపల్లె

పోరాటాల పురిటిగడ్డ రేపల్లె పట్టణం యుటిఎఫ్ జిల్లా ద్వితీయ నూతన కౌన్సిల్ సమావేశం ఆదివారం స్థానిక ఎంసీఏ హాల్లో జరుగుతుందని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎంవిబి సుబ్రహ్మణ్యం తెలిపారు. యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశాలు, స్వర్ణోత్సవ వేడుకలకు సిద్ధం చేస్తున్నట్లు యూటీఫ్ మండల అధ్యక్షులు సిహెచ్ రాజభూషణం శనివారం తెలిపారు. సమావేశానికి యుటిఎఫ్ సభ్యులందరూ హాజరుకావాలని కోరారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ సమావేశాలకు ఏర్పాటు చేసిన ముఖద్వారాన్ని పరిశీలించారు.

సీనియర్ సివిల్ జడ్జిగా ప్రశాంతి

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక కోర్టులో సీనియర్ సివిల్ జడ్జిగా కె ప్రశాంతి శనివారం బాధ్యతలు స్వీకరించారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా పని చేస్తూ పదోన్నతిపై ఆమె పర్చూరుకు వచ్చారు. ఇప్పటి వరకు చీరాల కోర్టు న్యాయమూర్తి ఎం సుధ ఇన్‌చార్జిగా వ్యవహరించారు. సీనియర్ సివిల్ జడ్జి హెూదాలో కేసులు విచారణను ప్రశాంతి చేపట్టారు.

అన్నదానం

ప్రజాశక్తి - పర్చూరు

మందిర నిర్మాణ దాతలు

మండలంలోని చౌన్నుభొట్ల అగ్రహారంలో నూతనంగా నిర్మించిన శ్రీ రామ మందిరం 40రోజులు పూర్తయిన సందర్భంగా ఏకాహం శనివారం నిర్వహించారు. పూర్ణాహుతి సందర్భంగా స్వామివార్లకు మందిర ప్రధాన దాత గోరంట్ల రామానాయుడు, పద్మజ దంపతులు విశేష పూజలు చేశారు. మాతృభూమిపై మమకారంతో రామానాయుడు తల్లిదండ్రులు గోరంట్ల వెంకటేశ్వర్లు, హైమావతి జ్ఞాపకార్థం రు.16లక్షలతో రామమందిరం నిర్మాణం చేశారు. గ్రామస్తుల సహకారంతో నిర్మాణ పూర్తిచేసినట్లు వివరించారు. అనంతరం అన్నదానం చేశారు.

వాటర్ ట్యాంక్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి - వేటపాలెం

ప్రజల దాహార్ తీర్చేందుకు ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి కృషి ఉందని మాజీ సర్పంచ్ జంగలి వెంకట రామారావు అన్నారు. మండలంలోని అక్కయ్యపాలెం పంచాయతీలోని లక్ష్మీపురం, గురవయ్య కాలనీ వద్ద తాగునీటి ట్యాంకు నిర్మాణానికి శనివారం పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే కృషితో రూ.24లక్షలు మంజూరైనట్లు తెలిపారు. రెండు నెలల్లోనే ట్యాంక్ నిర్మాణం పూర్తిచేసేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఐ కాశీవిశ్వనాథం, కార్యదర్శి పరణం పూర్ణ కుమారి పాల్గొన్నారు.

టిడిపిని గెలిపించుకుందాం

ప్రజాశక్తి - చీరాల

టిడిపిని గెలిపించుకుంటే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని టిడిపి ఇన్చార్జి ఎంఎం కొండయ్య అన్నారు. ఇంటింటికి భవిష్యత్తు గ్యారెంటీ, ఊరురా వాడ ప్రోగ్రామ్ కాలేజ్ సెంటర్ నందు ప్రారంభించారు. ప్రసాద నగరం కాలనీలో పర్యటించారు. టిడిపి బడుగు బలహీన వర్గాలకు అండదండగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో యువ నాయకుడు ఎం అమర్నాథ్, విష్ణుమొలకల మధు, పెదవల్లి శంభుప్రసాద్, అడ్డగడ్డ రామయ్య, పాకాల శ్రీను, చుక్కా కోటయ్య, తేలప్రోలు నాగేశ్వరావు, కౌత్రపు జనార్ధనరావు, గంజి పురుషోత్తం, నందం లావణ్య, పొట్టేటి రాజేశ్వరి, పులిపాటి శేఖర్, మద్దిల వెంకటేశ్వరరావు, బాలసుబ్రమణ్యం, అవ్వారు సాంబయ్య, నర్రా తిరుపతయ్య పాల్గొన్నారు.

రికార్డు రూములోనే విద్యుత్ సామాగ్రా?

ప్రజాశక్తి - భట్టిప్రోలు

రికార్డుల గడిలో కరెంటు సామాన్లు

స్థానిక పంచాయతీలో అత్యంత ప్రాధాన్యత కలిగిన రికార్డులు భద్రపరిచే గదిలోనే విద్యుత్ సామాన్లు కూడా వేయడం విస్మయానికి గురిచేస్తుంది. పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్మించిన కొట్లను అద్దె ప్రాతిపదికన అప్పగించారు. ఇదే ప్రాంగణంలో ఉన్న వాటర్ ట్యాంకు కింద ఒక సామాను భద్రపరచు గదిని కూడా ఏర్పాటు చేశారు. ఈ గదిలోనే విద్యుత్తు, పంపు ఇతర సామాగ్రిని నిల్వ చేస్తూ ఉంటారు. ప్రస్తుతం ఆ గదులు ఖాళీగానే ఉన్నప్పటికీ ఇటీవల నూతనంగా కొనుగోలు చేసిన విద్యుత్తు సామాగ్రిని రికార్డులు భద్రపరిచే గదిలోనే వేయటం వలన ఏ రికార్డు ఎక్కడుందో తీయటానికి సిబ్బందికి ఇబ్బందిగా మారింది. సామాగ్రిని బద్ధపరచుకోవటానికి కూడా ఒక కొట్టు లేకుండా చేయటం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనిపిస్తుందని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. సామాను భద్రపరచుకోవడానికి అవకాశం ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్య ధోరణితో రికార్డులు పరిరక్షించే గదిలోనే వీటిని కూడా వేయడం వలన రికార్డులు తారుమరయ్యే పరిస్థితి ఉందని వ్యాఖ్యానిస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు తక్షణ స్పందించి విలువైన రికార్డులు భద్రపరిచే గదిని, ప్రత్యేకంగా రికార్డులు కొరకే కేటాయించి, సామాగ్రిని తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

తుఫాను హెచ్చరికతో వేట నిషేధం

ప్రజాశక్తి - చీరాల

వాడరేవు తీరంలో పరిశీలిస్తున్న తహశీల్దారు

మిఛౌంగ్ తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్ళవద్దని తహశీల్దారు జె ప్రభాకరరావు మత్స్యకారులకు అవగాహన కల్పించారు. వాడరేవు సముద్ర తీరంలో ఆయన శనివారం పర్యటించారు. వేటకు వెళ్లిన మత్స్యకారుల వివరాలు సేకరించారు. ఈపాటికె మత్స్యకారులందరూ ఒడ్డుకు చేరుకున్నారని తెలిపారు. మరో రెండు పడవలు వేటకు వెళ్ళినట్లు సమాచారం అందడంతో వెంటనే వెనక్కి రావాలని సూచించారు. ఆయన వెంట నారాయణ, ఎస్ఐ సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఇన్చార్జి ఆర్ఎస్ శేఖర్ పాల్గొన్నారు. సూర్యలంక స్టేషన్ నుంచి క్షిపణి ప్రయోగంలు జరుపుతున్న సందర్భంగా తీర ప్రాంతం నుండి 100కిమీ పరిధిలో మత్స్యకారులు ఎవరూ మత్స్య వేటకు వెళ్లవద్దని కారంచేడు మత్స్య అభివృద్ధి అధికారి కె జిమ్మి రాజ తెలిపారు. ఓడరేవు మత్స్య సహాయకులు డార్విన్ చాట్ల, ఎల్ ప్రియాంక పాల్గొన్నారు.

రేపల్లె : మిచాంగ్ తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దారు డి మల్లికార్జునరావు ప్రజలకు సూచించారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం 8712655924కు సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె శివపార్వతి, సీఐ నజీర్ బేగ్, ఏడిఏ సయ్యద్ అక్తర్ హుస్సేన్, ఏఓ వాగోలు బుష్, సిడిపిఓ మాణిక్యం, ఎస్ఐ హరిబాబు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి

ప్రజాశక్తి - నిజాంపట్నం

సమావేశంలో ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు

పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కో-కన్వీనర్ ఏటుకూరి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురు పాటి బ్రహ్మయ్య ఆదేశాల మేరకు భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని తెలిపారు. స్థానిక హరిజనవాడలో నియోజకవర్గ అద్యక్షులు జూలకంటి బుజ్జి బాబు అధ్యక్షతన సమావేశంలో ఆయన మాట్లాడారు. శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టి ఏబిసిడి వర్గీకరణ చేసి బీజేపీ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా కన్వీనర్ కోమరాల శ్రీనివాస్ మాదిగ, రాష్ట్ర కో కన్వీనర్లు దున్నా రాబర్ట్ మాదిగ, ఆలూరి నారాయణ మాదిగ, విల్సన్ మాదిగ, దున్న ప్రదీప్ తేజ మాదిగ, పట్టాభి వెంకటేశ్వర్లు మాదిగ, మట్లపూడి సుధాకర్ మాదిగ, మట్లపూడి ప్రసాద్ మాదిగ, పి అనీష్ మాదిగ, ఎం ఆనందరావు మాదిగ పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న రోటరీ ప్రతినిధులు

సమాజసేవే రోటరీ లక్ష్యం

ప్రజాశక్తి - చీరాల

సమాజ సేవలో రోటరీ క్లబ్ అన్ని వేళల ముందు ఉంటుందని రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ బూసిరెడ్డి శంకరరెడ్డి అన్నారు. చీరాల క్లబ్ విజిట్ సందర్భంగా రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు నన్నపనేని రామకృష్ణ, నాగ మల్లేశ్వరరావు అధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలో వాటర్ మోటర్ ప్రారంభించారు. కార్యక్రమంలో హాస్పటల్ సూపర్డెంట్ డాక్టర్ సుభాషిని, అసిస్టెంట్ గవర్నర్ వెంకట సురేష్, బండారుపల్లి హేమంత్ కుమార్, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల ఎండి డాక్టర్ తాడివలస దేవరాజు, రోటరీ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు అడ్డగడ్డ మల్లికార్జునరావు, మువ్వల వంశీ, హనుమంతరావు, డాక్టర్ విజయ్ కుమార్, సుబ్రహ్మణ్యం, ఎంవి మాస్టర్, రావి వెంకటరమణారావు, వెంకటేశ్వరరెడ్డి, ఆర్‌విఎస్, డాక్టర్ రవితేజ పాల్గొన్నారు.

ప్రతాప్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి - చీరాల

డాక్టర్ కొప్పోలు ప్రతాప్

పట్టణంలోని శృంగారపేటకు చెందిన కొప్పోలు ప్రతాప్‌కు మచలీపట్నం కృష్ణా విశ్వవిద్యాలయం నుండి రసాయన శాస్త్రంలో డాక్టరేట్ ప్రధానం చేశారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లా డోర్నాల ప్రభుత్వ కళాశాలలో రసాయన శాస్త్రం విభాగ అధిపతిగా, అధ్యాపకునిగాఆ ఆయన పనిచేస్తున్నారు. ఆచార్య ఎంవి బసవేశ్వరరావు పర్యవేక్షణలో పరిశోధనలు చేశారు. వివిధ జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో రీసెర్చి ఆర్టికల్స్ ప్రచురితమైనట్లు తెలిపారు.

నేడు యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్

ప్రజాశక్తి - చెరుకుపల్లి

యుటిఎఫ్ జిల్లా రెండవ కౌన్సిల్ సభ నేడు రేపల్లెలో నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు శనివారం తెలిపారు. మండలం నుండి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు తరలి రావాలని కోరారు. ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు, ఉపాధ్యాయ నేతలు హాజరవుతారని తెలిపారు

నూతన ఓట్ల నమోదు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు శనివారం నిర్వహించిన ప్రత్యేక ఓటర్ల స్పెషల్ డ్రైవ్‌లో నూతన ఓట్లు నమోదైనట్లు తహశీల్దారు ధూళిపూడి వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రజల నుండి నూతన దరఖాస్తులు స్వీకరించారని తెలిపారు. కార్యక్రమాన్ని తహశీల్దారు పరిశీలించారు.

అవకతవకలకు పాల్పడితే చర్యలు

మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్

ప్రజాశక్తి-కనిగిరి

ఇంటింటికీ పంపిణీ చేస్తున్న రేషన్ మొబైల్ వాహనాన్ని శనివారం కనిగిరి పట్టణంలోని 10వ వార్డులో కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్ బియ్యం నాణ్యతను మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ పరిశీలించారు. రేషన్ బియ్యం సరఫరా సక్రమంగా జరుగుతుందా? అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా రేషన్ లబ్ధిదారులకు ఇళ్ల వద్దకే మొబైల్ వాహనాల ద్వారా రేషన్ పంపిణీ కొనసాగిస్తున్నారని, రేషన్ పంపిణీ చేస్తున్న ఎండియూ ఆపరేటర్లు రేషన్ పంపిణీలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం అందజేస్తున్న రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకు సక్రమంగా సరఫరా చేయాలని, బియ్యం ఇవ్వకుండా నగదు ఇస్తున్నట్లు తేలితే అటువంటి యండియూ ఆపరేటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రేషన్ సరఫరాలో ఏమైనా ఇబ్బందులు తలెత్తినా, ఎండియూ ఆపరేటర్లు అవకతవకలకు పాల్పడుతున్నారని తమ దృష్టికి వస్తే లబ్ధిదారులు నేరుగా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఛైర్మన్‌తో పాటు కౌన్సిలర్ శ్రీరామ్ సతీష్, వైసీపీ నాయకులు దాసరి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొండను తవ్వేస్తున్నారు

బూరేపల్లి కొండ గుల్ల ● బరితెగించి గ్రావెల్ తవ్వకాలు ● చోద్యం చూస్తున్న అధికారులు

ప్రజాశక్తి-మద్దిపాడు

అనుమతులతో వారికి పనిలేదు.. కనిపించినంత దూరం.. ఇష్టమొచ్చినంత లోతులో గ్రావెల్ తవ్వకాలు.. అధికార పార్టీకి చెందిన నాయకులు కొండను గుల్లచేసి పూర్తిగా దాని స్వరూపాన్నే మార్చేస్తున్నారు. టన్నుల కొద్దీ గ్రావెల్‌ను పగలు, రాత్రి తేడా లేకుండా లారీలలో తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. బరితెగించి ఈ తవ్వకాలు జరిగడం వెనుక అధికారుల అండ పుష్కలంగా ఉందనే విషయం వెల్లడవుతోంది.

మండల పరిధిలోని బూరేపల్లి కొండను తొలిచేస్తుండడంతో దాని స్వరూపం పూర్తిగా మారిపోతోంది. అక్రమార్కులు ఇష్టారీతిన గ్రావెల్ తవ్వుతున్నారు. చుట్టు పక్కల ప్రాంతాలకు ఇక్కడ నుంచే గ్రావెల్ తరలిపోతోంది. గుండ్లకమ్మలోకి రోడ్డు వేసి మరీ తవ్వకాల జోరు పెంచారు. పగలు మాత్రం నెమ్మదిగా తవ్వకాలు మొదలెడతారు. రాత్రి అయితే చాలు 'ఇక ఎవడ్రా మనల్ని ఆపేది' అన్న రీతిలో గుల్లగుల్లగా తవ్వి లారీలను రోడ్డెక్కిస్తున్నారు. ఊరును బట్టి రేటు మారుస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. సమయంతో పని లేకుండా ఎప్పుడు గ్రావెల్ కావాలన్నా అందుబాటులో దొరుకుతోంది.

తవ్వకాలకు మధ్యమధ్యలో విరామం

రోజుల తరబడి గ్రావెల్ తవ్వకాలను చేస్తున్నా మధ్యమధ్యలో కొంత విరామమిస్తూ అసలు తవ్వకాలు జరపడం లేదనే

తవ్వకాలు జరుపుతున్న బుల్డోజర్, మట్టిని తరలిస్తున్న టిప్పర్

సంకేతాలిచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. ఒకవేళ ఎవరైనా అధికారులు వారిని పట్టుకుంటే ఆ వెంటనే వారు బయటకు వచ్చి మరలా తవ్వకాలు మొదలు పెట్టడం పరిపాటిగా మారింది. అధికారులు కూల్.. కూల్..

బరితెగించి మరీ గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్నా.. రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు ఎవరూ అటువైపు కన్నెత్తి చూడటం లేదు. జిల్లా స్థాయి అధికారులు వస్తేనే వీళ్లు హడావుడి చేస్తారు. లేకపోతే కుర్చీలకే పరిమితమవుతారు. ప్రభుత్వ ఆదాయానికి భారీ స్థాయిలో గండి పడుతున్నా అధికారులకు నెల నెలా ఎవరి మామూళ్లు వారికి వెళ్తుండటంతో నోరు మెదపడం లేదని పలువురు బహిరంగంగానే అంటున్నారు.

బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కరపత్ర ప్రచారం

పేద ప్రజల సొంతింటి కల నిర్వీర్యం

ప్రజాశక్తి-మద్దిపాడు

పేద ప్రజల సొంతింటి కలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని టిపిడి మండల అధ్యక్షులు మండవ జయంత్‌బాబు అన్నారు. మండల పరిధిలోని రాచవారిపాలెం గ్రామంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫోన్లో వివరాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా జయంత్‌బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రజల కోసం ఎన్టీఆర్ హౌసింగ్ కింద ఇళ్ల మంజూరు చేసిందన్నారు. కొంత డబ్బు లబ్ధిదారుడు పెట్టుకోగా మరికొంత ప్రభుత్వం ఇచ్చిందని, ఆ బిల్లులను కూడా వైసీపీ ప్రభుత్వం ఇప్పటివరకు ఇవ్వలేదని అన్నారు. ఉచిత ఇసుకను బ్లాక్ మార్కెట్లో ట్రక్ రూ.5,000 చేసి కొనుగోలు చేయలేని పరిస్థితి కల్పించారన్నారు. అనంతరం మేనిఫెస్టో గురించి ఇంటింటికీ తిరిగి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు అడ్డాల ఫణి, క్లస్టర్ ఇన్‌ఛార్జి దేవబత్తిన ప్రసాదరావు, యూనిట్ ఇన్‌ఛార్జి రావి ఉమామహేశ్వరరావు, ముళ్లూరి మురళి, మండవ గోపి చంద్, చింతల శ్రీను, రావి నరసింహారావు, స్వయంపు శ్రీనివాసరావు, రావి శ్రీనివాసరావు, గ్రామస్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆ వీఆర్‌ఓపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలో కొంతమంది అధికారులు విధులకు డుమ్మా కొడుతూ, ప్రజలను తిప్పుకుంటూ వారి సమస్యలను పరిష్కరించకుండా అనేక ఇబ్బందులు పెడుతున్నారని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మురళీకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యను తెలుసుకొని పరిష్కరించాల్సిన రేగుమానుపల్లె వీఆర్‌ఓ అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం రేగుమానిపల్లె సచివాలయాన్ని సందర్శించగా వీఆర్‌ఓ శ్రీకాంత్ విధులకు డుమ్మా కొట్టినట్లు వెల్లడైందని తెలిపారు. ఇతని ప్రవర్తన పట్ల ఆరా తీయగా నెలకు పది రోజులే విధులకు హాజరవుతున్నారని గ్రామస్తులు తనకు తెలిపారని ఎంపిపి అన్నారు. దీంతో రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలు వీఆర్‌ఓ అందుబాటులో లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రజలకు అందుబాటులో లేని వీఆర్‌ఓ శ్రీకాంత్‌పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని, ఆయన మినిట్ బుక్‌లో రాతపూర్వకంగా నమోదు చేసినట్లు గ్రామస్తులకు తెలిపారు. విధులకు డుమ్మాకొట్టే అధికారులపై చర్యలు తీసుకొని వారు సక్రమంగా విధులు హాజరయ్యేలా చూడాల్సిన బాధ్యత ఉందని ఎంపిపి మురళీకృష్ణ అన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ ఛైర్మన్, కమిషనర్

వృద్ధులకు సాయం పంపిణీ

ప్రజాశక్తి-కనిగిరి

అమిగోస్ ఫౌండేషన్ సంస్థ ద్వారా శనివారం వాసవీ ఓల్డ్ ఏజ్ హోమ్‌లో ఉన్న వృద్ధులకు దుప్పట్లు, 50 కేజీల బియ్యం, 5 కేజీల కందిపప్పు అందజేశారు. ఒక పూట భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కనిగిరి మునిసిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫూర్, మునిసిపల్ కమిషనర్ నారాయణరావు, మండల విద్యాధికారి సంజీవ్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మునిసిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫూర్, కమిషనర్ నారాయణరావు మాట్లాడుతూ అమిగోస్ ఫౌండేషన్ (గవర్నమెంట్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు) చేపట్టిన సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. యువకులు సమాజ సేవ చేయడానికి ముందుకు రావడం శుభపరిణామమని తెలిపారు. అమిగోస్ ఫౌండేషన్ అధ్యక్షులు టి అంజిబాబు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు అందరు కలిసి ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం ఆనందదాయకమని అన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ చెన్న కేశవులు, అమిగోస్ ఫౌండేషన్ సభ్యులు గంటా ప్రతాప్, హరిబాబు, నారాయణ, ప్రభుదాస్, శివకృష్ణ, తిమోతి, ఆనందరాజు, జేమ్స్, మల్లికార్జున, రవి, నారాయణ గుప్తా, పారా లీగల్ వాలంటీర్ నవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల రహిత ఏపీనే ధ్యేయం

ప్రజాశక్తి-కనిగిరి

అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని లింగ-ఆధారిత హింసకు వ్యతిరేకంగా 16 రోజుల క్రియాశీల కాలం, హింస యొక్క దుష్ప్రభావాల గురించి ప్రజల్లో అవగాహన కార్యక్రమాల్లో భాగంగా శనివారం కనిగిరి పట్టణంలో సెర్ఫ్, వైఎస్సార్ క్రాంతి పథం ఆధ్వర్యంలో బాల్య వివాహాల రహిత ఆంధ్రప్రదేశ్ ధ్యేయంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. మహిళా సంఘాలతో బాల్య వివాహాల నిషేధంపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎపిఎం పి జీవరత్నం, సిసిలు జిలాని, బాషా, సుబ్రహ్మణ్యం, శ్రీను, వజ్రమ్మ మండల సమైక్య అధ్యక్షురాలు నాగలక్ష్మి, పారా లీగల్ వాలంటీర్, జిల్లా ఎస్‌బిసిసి సభ్యులు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు కోఆర్డినేటర్ ప్రేమ్ కుమార్, కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్, సార్డ్స్ సంస్థ కమ్యూనిటీ సోషల్ వర్కర్ సలోమి, వివోఎలు, మండల సమాఖ్య ఎగ్జిక్యూటివ్ సభ్యులు, పొదుపు సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

ప్రజాశక్తి-కనిగిరి

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు దరిచేరవని కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం పట్టణంలోని 12వ వార్డులో కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కౌన్సిలర్ శ్రీరామ్ సతీష్ పర్యటించగా వార్డులో పిచ్చిచెట్లు, చిల్లచెట్లు పెరిగి విషసర్పాలు తిరుగుతూ ఇబ్బందికరంగా ఉందని ప్రజలు తెలియజేయగా వెంటనే మున్సిపల్ అధికారులను పిలిపించి చిల్లచెట్లు, పిచ్చిచెట్లు పెరిగి ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్నవి కనుక వాటిని ప్రజలకు ఇబ్బంది లేకుండా తొలగించమని ఆదేశించారు. వార్డులో ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, చెత్తాచెదారాన్ని రోడ్లపై వేయవద్దని ఆయన ప్రజలకు సూచించారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని మున్సిపల్ కార్మికులచే శుభ్రం చేయించారు. వర్షాకాలంలో ఎక్కువగా విషజ్వరాలు, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ నుంచి మనల్ని మనం రక్షించుకోవాలని, దోమలు రాకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ శ్రీరామ్ సతీష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి అందజేత

ప్రజాశక్తి- సిఎస్ పురం

కదిరి వెంకట నరసయ్య, లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతూ ఆదివారం నిర్వహించే ఎన్ఎంఎంఎస్ పరీక్షకు హాజరవుతున్న ఏడుగురు విద్యార్థినులకు కళాశాల కెమిస్ట్రీ అధ్యాపకుడు వల్లూరి సాంబశివరావు అవసరమైన పరీక్ష అట్టలు, పెన్నులు, పెన్సిళ్లు వగైరా తన సొంత నిధులతో అందించారు. వాటిని పాఠశాల పిఎంసి కమిటీ ఛైర్మన్ ఇరగని మాధవరావు చేతుల మీదుగా విద్యార్థినులకు

పరీక్షా సామగ్రి అందజేస్తున్న స్కూల్ ఛైర్మన్

అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ తిరుపతయ్య, కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పరీక్ష బాగా రాసి మంచి ర్యాంకు సాధించాలని ఆకాంక్షించారు.

అల్లూరయ్య మృతి తీరని లోటు: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-సిఎస్ పురం

మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన కామనబోయిన అల్లూరయ్య(55) మరణం వైసిపికి తీరనిలోటని కనిగిరి ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్‌యాదవ్ తెలిపారు. శనివారం ఆయన చెర్లోపల్లిలోని అల్లూరయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అల్లూరయ్య పార్టీకి ఎంతో కష్టపడి పని చేసేవాడని, అటువంటి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గత నెల రోజుల క్రితం అన్నదమ్ముల మధ్య జరిగిన ఘర్షణలో గాయపడిన అల్లూరయ్య చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతునికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. నివాళులర్పించిన వారిలో మండల పరిషత్ అధ్యక్షులు మూడమంచు వెంకటేశ్వర్లు, మండల సచివాలయ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, మండల వైసిపి అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య, మున్నీతి వెంకటేశ్వర్లు, అద్దంకి రమణయ్య, మండల యూత్ అధ్యక్షులు ఎం ఆటేలయ్య, కె వెంకటాద్రి, పలువురు వైసిపి నాయకులు ఉన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కొత్తపట్నం

శ్రీరామ్ హాస్పిటల్ దత్తత గ్రామం కొత్తపట్నంలో గ్రామ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రతి నెల మొదటి ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మూడో తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి కొత్తపట్నం లోని శ్రీవాణి విద్యా నికేతన్ పాఠశాలలో ఈ ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని తెలిపారు. ఇందులో అనుభవజ్ఞులైన వైద్యులు పాల్గొని అందరికీ అన్ని రకాల వ్యాధులకు పరీక్షించి, తగిన సలహాలు సూచనలు అందిస్తారని తెలిపారు. అవసరం అయినవారికి రక్త పరీక్షలు, గుండె పరీక్ష ఈసీజీ, మొదలయిన పరీక్షలు ఉచితంగా చేసి మందులు అందిస్తామని తెలిపారు. ఈ సదవకాశాన్ని కొత్తపట్నం మండల గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సకాలంలో పన్నులు చెల్లించండి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ప్రజలు నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన ఆస్థిపన్ను, నీటి పన్ను, యూజర్ చార్జీలు సకాలంలో చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు కోరారు. స్థానిక లాయర్‌పేట సచివాలయం పరిధిలోని పలు ప్రాంతాల్లో దుకాణదారులు, నివాసితులను కమిషనర్ శనివారం నేరుగా కలిసి పన్నుల డిమాండ్ నోటీసులు అందజేశారు. నిర్ణీత సమయంలోపు పన్నులు చెల్లిస్తే పన్ను చెల్లింపు దారులకు కూడా ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. ఎలాంటి అదనపు చార్జీలు ఉండవని వివరించారు. పలువురి నుండి పన్ను చెల్లింపు చెక్కులను కమిషనర్ స్వీకరించారు. ముందుగా 35వ డివిజన్ సచివాలయాన్ని పరిశీలించారు. విధులకు సకాలంలో హాజరు కాని సిబ్బందికి హాజరు పట్టీలో గౌర్హాజరు నమోదు చేశారు. ఆయన వెంట 35వ డివిజన్ కార్పొరేటర్ ఆదిపూడి గిరిజా శంకర శాండిల్యా, రెవిన్యూ అధికారి మధుసూదన్‌రావు, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ మిరియాల శ్రీనివాసరావు, ఎఈ చంద్రశేఖర్ ఉన్నారు. అనంతరం కమిషనర్ పాత మార్కెట్ ప్రాంతంలోని పద్మాల బేకరి వద్ద మురుగు కాల్వల్లో పూడిక తీత పనులను పరిశీలించారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్న అశోక్‌రెడ్డి

టి10 క్రికెట్ ప్రారంభం

ప్రజాశక్తి - శింగరాయకొండ

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ప్రకాశం క్రికెట్ లీగల్ బై మాగుంట కొండేపి నియోజకవర్గ టి టెన్ క్రికెట్ టోర్నమెంటును వైసిపి రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసరెడ్డి, యువ పారిశ్రామికవేత్త మాగుంట రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఈ క్రికెట్ టోర్నమెంట్లు నియోజకవర్గ స్థాయిలో జరుగుతున్నాయని తెలిపారు. క్రికెట్లో గ్రామస్థాయి నుంచి ఢిల్లీ స్థాయికి వెళ్లాలన్న ఉద్దేశంతో టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బెల్లం సత్యనారాయణ, సామంతుల రవికుమార్‌రెడ్డి, రాపూరి ప్రభావతి, శీలం రాము, క్రికెట్ నిర్వాహకులు మారెడ్డి వెంకటాద్రిరెడ్డి, ఎస్‌కె మున్నా, మోటుపల్లి కిషోర్, పి సాగర్‌రెడ్డి, షేక్ సలీం భాష పాల్గొన్నారు.

పలువురినీ కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న డికె మస్తాన్

పలువురు కాంగ్రెస్‌లో చేరిక

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్ద దోర్నాల మండలంలో కాంగ్రెస్ బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్నట్లు ఓబీసీ జిల్లా చైర్మన్ డికె మస్తాన్ తెలిపారు. యడవల్లి గ్రామానికి చెందిన చిట్యాల శ్రీకాంత్‌రెడ్డి, వెంకట రామిరెడ్డి, చిట్యాల నారాయణాయరెడ్డి కాంగ్రెస్‌లో శనివారం చేరారు. పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ రసూల్, పెద్దారవీడు కన్వీనర్ కొతారు కొండయ్య, ప్రకాశం హ్యూమన్ రైట్స్ చైర్మన్ వలపర్ల మోసేబాబు, శౌంఠి శ్రీనివాసరెడ్డి, రువ్వల శ్రీను, ఖలీల్, మాజీ సర్పంచ్ చిన్న కాశయ్య, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ఒద్దుల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

మంత్రి సురేష్ సొంత నిధులతో బోరు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని చింతల అగ్రహారం గ్రామంలో మంచి నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నట్లు వైసీపీ నాయకులు మంత్రి సురేష్ దష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన మంత్రి సురేష్ వెంటనే గ్రామానికి తన సొంత నిధులతో బోర్ బండిని పంపిచి వేయించాడు. నీరు పుష్కలంగా పడ్డాయి. తమ సమస్యను పరిష్కరించిన మంత్రి సురేష్‌కి గ్రామస్తులు కతజ్ఞతలు తెలిపారు.

సత్వర చర్యలపై రైతాంగానికి అవగాహన

రైతులకు సూచనలు ఇస్తున్న ఎఒ స్వర్ణలత

ప్రజాశక్తి - టంగుటూరు

తుఫాను హెచ్చరికల నేపథ్యంలో వివిధ రకాల పంటల విత్తన సాగు చేయవద్దని ఎఒ జి స్వర్ణలత సూచించారు. మండలంలోని ఎం నిడమలూరు, పొందూరు గ్రామాలలో ఆమె శనివారం పర్యటించి రైతులకు సూచనలు చేశారు. రబీ సీజన్‌లో 132 ఎకరాలలో మిర్చి, 139ఎకరాల్లో వరి, 550ఎకరాలలో మినుము, 1137 ఎకరాలలో శనగ, 5093ఎకరాలలో పొగాకు సాగు చేపడుతునట్లు తెలిపారు. వీటితోపాటు మరో 64ఎకరాలలో జూట్, కంది, కూరగాయల సాగును కూడా చేస్తున్నారని తెలిపారు. పంటల సాగుకు అనువైన సమయమైనప్పటికీ వాతావరణ శాఖ మిచాంగ్ తుఫాను హెచ్చరికల కారణంగా సాగును కొద్ది రోజులు వాయిదా వేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు కె సుభాషిణి ఉన్నారు.

యర్రగొండపాలెం : తుఫాను హెచ్చరికల నేపథ్యంలో రైతాంగానికి సత్వర చర్యలపై అవగాహన కల్పిస్తున్నట్లు ఏడీఏ కె నీరజ తెలిపారు. వరి పంట గింజ గట్టిబడి కోతకు సిద్ధంగా ఉన్న వరిలో సత్వరమే కంబైన్డ్ హార్వెస్టర్ ఉపయోగించి వచ్చిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతంలో వర్షంకు తడవకుండా ఆరబెట్టు కోవడం మంచిదని అన్నారు. తగినన్ని టార్పలిన్, పాలిథిన్ పట్టాలను పూర్తి స్థాయిలో అందుబాటులో పెట్టుకోవాలని చెప్పారు. ఆ ధాన్యం ఆరబెట్టుకునే విధంగా వుండాలని తెలిపారు. వరి కోసి పనలు చేనులో వుండే పరిస్థితులలో తక్షణమే పనలను కట్టలు కట్టి గూడు లేదా కుప్పలు పోసి పంటను వర్షంకు తడవ కుండా చూసుకోవాలన్నారు. మొలకలు రాకుండ 5శాతం ఉప్పు ద్రావణం పిచికారీ చేయాలని తెలిపారు. పత్తి, మిరప పంటల పంటలలో వర్షపు నీరు నిలవ కుండా, వర్షపు నీరు వేగంగా, సులభంగా కొట్టుకుపోయే విధంగా చేల గట్లలో ఎక్కువ సంఖ్యలో గండ్లు చేసుకో వాలని చెప్పారు. పత్తి పంట మూడో తీతకు కాయలు విచ్చుకుని పత్తి తీతకు సిద్ధమైన కాయల నుండి పత్తిని తీయడం, పచ్చి మిరప, పండు మిరపను చేను నుండి కోసి అధిక వర్షం నుండి కాయలు తడవకుండా కాపాడుకోవాలని తెలిపారు.

ఎడిఎ కె నీరజ

ధాన్యం నూర్పిడి పరిశీలిస్తున్న ఎఒ సుబ్బారెడ్డి

పంగులూరు : తుఫాను హెచ్చరికల నేపథ్యంలో మినుము రైతులకు ఎఒ సుబ్బారెడ్డి సూచనలు చేశారు. ఆది, సోమవారాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఖరీఫ్‌లో 2,800ఎకరాల్లో మినుము సాగు చేశారని తెలిపారు. అందులో కొంత ఈపాటికే నూర్పిడి చేశారని చెప్పారు. ఇంకొంత నూర్పిడి చేసేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. నూర్పిడి చేయాల్సిన వాళ్లు వెంటనే పంటను నూర్పిడి చేసుకోవాలని సూచించారు. వర్షంలో ఓదెలపై పైరు ఉంటే విత్తనాలు తడిసిపోయే ప్రమాదం ఉందని అన్నారు. కాయ తడిస్తే విత్తనాలు మొలకెత్తే అవకాశం ఉందని అన్నారు. తడిసిన మినుములను ధర తగ్గించి వ్యాపారులు అడిగే ప్రమాదం ఉందని చెప్పారు. కోత కోయాల్సిన పంటను ప్రస్తుతం వాయిదా వేసుకోవాలని కోరారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

అద్దంకి : వరికి ప్రత్యామ్నాయంగా అపరాలు సాగు చేసుకోవాలని బాపట్ల ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఎంసీ ఓబయ్య సూచించారు. ధర్మవరం ఆర్‌బికెలో ధర్మవరం, కలవకూరు, శంఖవరప్పాడు రైతులకు అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. అపరాల సాగు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. కేజీ శనగ విత్తనలకు 5గ్రాములు ట్రైకోడర్మా విరిడితో విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. డిప్యూటీ డైరెక్టర్ విజయ నిర్మల మాట్లాడుతూ రానున్న 3రోజులు తూఫాన్ కారణంగా అధిక వర్షాలు కురుస్తాయని, రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న పిహెచ్‌సి వైద్యులు

గురుకులంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి - యర్రగొండపాలెం

స్థానిక గురుకుల బాలుర, బాలికల పాఠశాలల్లో వెంకటాద్రిపాలెం ప్రభు త్వ వైద్యాధికారి డాక్టర్ వి కోటా నాయక్, డాక్టర్ సయ్యద్ నబీరసూల్ వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. దగ్గు, జలుబు, కళ్ల కలక, లాంటి వాటికి మందులు పంపిణీ చేశారు. జ్వర పీడితులకు పరీక్షలు నిర్వహించి చికిత్స చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాలను పరిశుభ్రత పాటించాలని చెప్పారు. దోమలు ప్రభలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ పిసిహెచ్ వెంకటేశ్వర్లు, సిహెచ్‌ఒలు శివనాగమణి, రమ్య మానస, శంకర్ నాయక్, చిన్నా నాయక్, హాస్టల్ ఎఎన్‌ఎంలు పిన్నమ్మ, వెంకటలక్ష్మి, నలగాటి వెంకట్రామయ్య నాయుడు పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటరు క్యాంపెయిన్ నిర్వహణ

ప్రజాశక్తి - యర్రగొండపాలెం

ఓటరు చేర్పులు, మార్పులు కోసం శనివారం మండలంలో బూత్ స్థాయిలో ప్రత్యేక ఓటరు క్యాంపెయిన్ నిర్వహించారు. బిఎల్వోలు బూత్‌ల వద్దనే ఉన్నారు. అర్హత కలిగి ఇంకా ఓటర్లుగా నమోదు కాని వారి కోసం క్యాంపెయిన్ నిర్వహించినట్లు ఏఈఆర్వో కె రవీంద్రారెడ్డి తెలిపారు. 18 నుండి 19 సంవత్సరాల మధ్య వయసు కలిగిన యువతను గుర్తించి ఓటర్లుగా నమోదు చేస్తున్నట్లు తెలిపారు. జూనియర్, ఇతర కళాశాలల్లో ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఎలక్షన్ డిటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పట్టణ వాసులను భయపెడుతున్న కోతులు

కోతులు బాబోయ్..

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పట్టణంలో కోతులతో ప్రజలు హడలిపోతున్నారు. ఏకంగా జగనన్నకు చెబుదాంకు కాల్ చేసి తమను కాపాడాలని కోరుతున్నారు. కోతుల పేరు వింటినే యర్రగొండపాలెం హడలెత్తుతుంది. ఎప్పుడు ఎటువైపు నుంచి వచ్చి తమపై దాడి చేస్తాయో అని బిక్కుబిక్కు మంటున్నారు. ఏ వస్తువైనా తమ ఇంటి ముందు ఆర పెడితే వాటిని అర క్షణంలో నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక ఇంటి నుంచి పిల్లలను సైతం పద్దలు బయటకు రానివ్వడం లేదు. ఆవసరం ఉంటేనే తప్ప పెద్దలు కూడా బయటికీ పచ్చే సాహసం చేయడం లేదు. ఇందిరా నగర్, అంబేద్కర్ నగర్, ఆసీఫ్ నగర్, చైతన్య నగర్‌లలో ఎక్కువగా కోతులు సంచరిస్తున్నాయి. సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంలో వందల సంఖ్యలో కోతులు సంచరిస్తుంటాయి. ఆహారం కొరత, ఇతర కారణాల చేత అవి అడవి నుంచి గ్రామాల వైపు వస్తున్నాయి. కోతులు కంట బడిన చిన్న పిల్లలు, పెద్ద వారిపై వారు ఏమైనా చేస్తారేమోనని భయపడి గాయ పరుస్తున్నాయి. ఇప్పటికే 50మందిని పైగా గాయ పరిచాయి. అధికారులు స్పందించి కోతుల బెడదను తీర్చాలని కోరుతున్నారు.

కంట్రోల్ రూమ్ ఏర్పాటు

ప్రజాశక్తి -ఒంగోలు సబర్బన్

'మిచాయింగ్ తుఫాన్' భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో నగరపాలక సంస్థ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను స్వీకరించి వాటిని సంబంధిత సిబ్బంది దష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించుటకు గాను 24గంటలు సిబ్బందిని నియమించినట్లు పేర్కొన్నారు. తుఫాను తీవ్రత తగ్గి సాధారణ పరిస్థితిలు నెలకొనే వరకు కంట్రోల్ రూమ్‌లో విడతల వారీగా సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. తుఫానుకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే నగర ప్రజలు 08592 227799కు తెలియజేయాలని కోరారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి

ప్రజాశక్తి - టంగుటూరు

జాతీయ రహదారిపై ప్రమాదాలు నివారించేందుకే జంగిల్ క్లియరెన్స్ పనులు నిర్వహిస్తున్నట్లు ఎస్సై షేక్ ఖాదర్ బాషా తెలిపారు. ఉత్తర బైపాస్ సర్వీసు రోడ్డు పక్కన పిచ్చి చెట్లు అధికంగా పెరిగి రాత్రి వేళలలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపై ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో శనివారం జెసిబి సహాయంతో రహదారి పక్కనున్న పిచ్చి చెట్లు తొలగింపును ఆయన దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఇటీవల పలువురు వ్యక్తులు పోగొట్టుకున్న సెల్ ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకున్న ఎస్‌ఐ సదరు సెల్ ఫోన్లను శనివారం యజమానులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై ఖాదర్ బాషాకు కతజ్ఞతలు తెలిపారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

ప్రజాశక్తి - యర్రగొండపాలెం

మండలంలోని గంగపాలెం, నరసాయిపాలెం గ్రామాలలో శనివారం వికసిత సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సంధర్భంగా గంగపాలెం ప్రభుత్వ పాఠశాలలో ఎంపిడిఒ నాగేశ్వర ప్రసాద్, ఎంఈఒ పి ఆంజనేయులు, సర్పంచ్ లక్ష్మమ్మతో పాటు ఇతర అధికారుల బృందం మధ్యాహ్న భోజన పథకం, పరీక్షలను తనిఖీ చేశారు. విద్యార్థుల సామార్థ్యాలు, చదవడం, రాయడం, ప్రక్రియలను చూశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులందరూ ఆంగ్లంలో చక్కగా మాట్లాడే విధంగా తర్ఫీదునివ్వాలని ఎంఈఒ తెలిపారు. వర్కు బుక్స్, డైరీలు, లెసన్ ప్లాన్ పరిశీలించారు. స్మార్ట్ టీవీలు ఉన్న పాఠశాలల్లో ప్రత్యక్ష తరగతుల ద్వారా నిర్వహించే పరీక్షలు, ఇంగ్లీషు భాషాభివృద్ధికి చక్కగా ఉపయోగపడతారని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కోటిరెడ్డి, లక్ష్మి ప్రసన్న పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి

ప్రజాశక్తి - పుల్లలచెరువు

లింగ వివక్షకు, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏపిఎం వెంకటయ్య ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. డిఎల్‌డిఒ సాయికుమార్ అధికారుల చేత ప్రతిజ్ఞ చేయించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, 18ఏళ్లు నిండని వారికి వివాహం చట్ట రిత్యా నేరం అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మరియదాసు, ఈఓఆర్‌డి శరత్ బాబు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

ప్రజాశక్తి - పుల్లలచెరువు

వికసిత భారత్ సంకల్ప యాత్ర జయప్రదం చేయాలని ఎంపిడిఒ మరియదాసు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 4 నుండి జరిగే యాత్ర కార్యక్రమపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. కార్యక్రమంలో డిఎల్‌డిఒ బివిఎన్ సాయికుమార్, తహశిల్దార్ దాసు, ఈఓఆర్‌డి శరత్ బాబు, ఎంఈఒ ఇందిరా ప్రసాద్, పశు వైద్యాధికారి నాగుల మీరా, విద్యుత్తు ఏఈ కిషోర్, పిఆర్ ఏఈ నాగప్ప, ఏపీఓ ఎలిషా పాల్గొన్నారు.

వ్యవసాయ సలహా మండలి సమావేశం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని ఒకటో ఆర్‌బికెలో వ్యవసాయ సలహా మండలి సమావేశం శనివారం నిర్వహించారు. ఎఒ జవహర్ లాల్ నాయక్ వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న ఈ పంట నమోదు, ఆర్‌బికేల ద్వారా ఎరువులు, ఉచిత పంటల భీమా పథకం, కౌలు రైతులకు బ్యాంకు రుణాలు, ప్రకతి వ్యవసాయం, డ్రిప్ పథకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు విశ్వనాథ్, ఆనందరవు పాల్గొన్నారు.

తహశీల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

ప్రెస్ క్లబ్‌కు స్థలం కేటాయించాలి

ప్రజాశక్తి - రేపల్లె

ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరుతూ తహశీల్దారు మల్లిఖార్జునరావుకు జర్నలిస్టులు శనివారం వినతిపత్రం అందజేశారు. సీనియర్ జర్నలిస్ట్ బొడ్డు మనివర కుమార్ మాట్లాడుతూ తాలూకా ప్రాంగణంలోని విఆర్ఓ భవనం, తహశీల్దారు గెస్ట్ హౌస్ మధ్య ఉన్న ఖాళీ స్థలాన్ని ప్రెస్ క్లబ్‌కు కేటాయించాలని కోరినట్లు చెప్పారు. స్పందించిన తహశీల్దారు మల్లికార్జునరావు మీడియా మిత్రులకు తాను ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తానని సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. తహశీల్దారు మీడియా తరుపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జర్నలిస్టులు ఆనంద్, వెంకయ్య, రమేష్ బాబు, భారత్, గంగాధర్, బాను పాల్గొన్నారు.

భూగోళాన్ని రక్షించడం ఎలా?

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక టీ అమరావు ఉన్నత పాఠశాలలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ భూతము నుండి భూగోళాన్ని రక్షించడం ఎలా అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు శనివారం నిర్వహించారు. ఈ పోటీలలో సీనియర్స్ విభాగంలో షేక్ నాజ్మిన్, పీ గీతిక, జి అవినాష్, జూనియర్స్ విభాగంలో జి సుప్రియ, సయ్యద్ హర్షియా, జీవి పావని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, టాటా కన్సల్టెన్సీ ప్రతినిధి రమేష్ ను పాఠశాల కరస్పాండెంట్ పి మల్లికార్జునరావు, హెచ్ఎం సి రామ కోటేశ్వరరావు, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

మాట్లాడుతున్న రోటరీ గవర్నర్ బూసిరెడ్డి శంకరరెడ్డి

గ్రామీణ ప్రాంతాల్లో రోటరీ సేవలు

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

రోటరీ గవర్నర్ డాక్టర్ బూసిరెడ్డి శంకరరెడ్డి అధికారిక పర్యటన ఇంకొల్లులో శనివారం నిర్వహించారు. సభకు క్లబ్ అధ్యక్షులు కరి కమలేశ్వరరావు అధ్యక్షత వహించారు. పట్టణాలలోని రోటరీ క్లబ్ల కంటే గ్రామీణ ప్రాంతాలలోని రోటరీ క్లబ్లు క్రమ తప్పకుండా సమావేశంలు ఏర్పాటు చేసుకోవడం సంతోషాన్ని కలిగించిందని పేర్కొన్నారు. జరుబులవారిపాలెం వద్ద శిథిలావస్థలోవున్న చెక్ డాంను పునర్నిర్మించితే సముద్రంలోనికి వృధాగా పోయే నీటిని ఒడిసిపట్టి సుమారు 3వేల ఎకరాలకు నీటిని అందించడమేకాక పరిసరగ్రామాల తాగు నీటి అవసరాలను తీర్చవచ్చని విలేఖరులు అడిగిన ప్రశ్నకు గవర్నర్ స్పందించారు. దానిని పరిశీలించి సమగ్ర ప్రాజెక్ట్ నమూనా తయారు చేయించి, దానిని పూర్తిగా చేయుటకు అవసరమైన సహకారం అందిస్తామని వాగ్దానం చేశారు. రోటరీ గంగ ద్వారా సుమారు 60వేల లీటర్ల ఆర్ఓ నీటిని అందిస్తున్నట్లు తెలిపారు. రోటరీ సేకా కార్యక్రమాలను అభినందించారు. కంటి వైద్య శిబిరంలో సహకరించిన వారికి అభినందన పత్రాలు అందజేశారు. రామకోటిరెడ్డి మాష్టారు పేద విద్యార్థి తన్నీరు దీక్షకు రు.10వేల ఆర్థిక సహాయం గవర్నర్ ద్వారా అందజేశారు. దగ్గుబాడు నివాసి, వికలాంగునికి రాఘవరాజు అందజేసిన వీల్ ఛైయిర్‌ను అందజేశారు. ఇంటూరి ఆంజనేయులు, రామకోటిరెడ్డి, ఉదయకుమారిని క్లబ్ ప్రతినిధులు సత్కరించారు. కార్యక్రమములో జెట్టి వెంకటేశ్వర్లు, చుండి సాంబశివ రావు, డాక్టర్ ఆలా శ్రీకృష్ణమూర్తి, మద్దినేని హనుమం తరావు, సోమేపల్లి రామమోహనరావు, పేర్ని సత్యనారా యణ, ఐఎంవి ప్రసాద్, వి శ్రీమన్నారాయణ, బి అంజిరెడ్డి, హన్ను, జి నాగేశ్వరరావు, వి ఆంజనేయులు, వాసుదేవరావు, రవీంద్రానాధరెడ్డి, అలవల రాఘవరెడ్డి పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - భట్టిప్రోలు (వేమూరు)

వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నక్క ఆనందబాబు

టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి సమావేశం వేమూరు ఎన్టీఆర్ పురం వేదిక వద్ద శనివారం నిర్వహించారు. సమావేశంలో మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన గెలుపు ఖాయమని అన్నారు. వైసిపి గెలిచిన నాలుగున్నరేళ్లుగా రాష్ట్రం అభివృద్ధికి దూరమైందని అన్నారు. టిడిపి హయాంలో వేసిన రహదారుల తప్ప ప్రస్తుత వైసిపి పాలనలో ఏ ఒక్క రోడ్డు వేసిన దాఖలాలు లేవని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తన ఓటు ద్వారా వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సమయం ఆసన్న మైందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమవు తుందని అన్నారు. అనంతరం బాబు షఉటి, భవిష్యత్తు గ్యారెంటీ అనే నినాదంతో ఉన్న గోడ పత్రికను ఆవిష్కరించారు. వేమూరు ఎఎంసి మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు, తూను గుంట్ల సాయిబాబా, మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు సయ్యద్ సిరాజుద్దీన్, టిడిపి భట్టిప్రోలు మండల కన్వీనర్ వాకా శేషుబాబు, బీసీ సెల్ నాయకులు రాయని ప్రసాదరావు, ఎడ్ల జయసిలరావు, కనపర్తి సుందరరావు, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా విజయబాబు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు (వేమూరు)

కేక్ కట్ చేస్తున్న ఆనందబాబు, ఆలపాటి

వేమూరు ఎఎంసి మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు 60వ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ పుర వేదిక వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో మాజీ మంత్రులు నక్కా ఆనందబాబు, ఆలపాటి రాజేంద్రప్రసాద్ 60కేజీల కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మరిన్ని పుట్టినరోజు వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తూనుగుంట్ల సాయిబాబా, సిరాజుద్దీన్, రాయన ప్రసాద్, ఎడ్ల జయశీలరావు, కనపర్తి సుందరరావు, మైనేని మురళీకృష్ణ, కనగాల మధుసూదన ప్రసాద్, మాచర్ల నాగరాజు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

హడావుడిగా ధాన్యం లోడు చేస్తున్న రైతులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు (వేమూరు)

అల్పపీడనం వాయుగుణంగా మారి తుఫాను సంభవించనున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలతో రైతులు హడావుడిగా ధాన్యాన్ని తరలించే పనిలో నిమగ్నమయ్యారు. కొల్లూరు, వేమూరు, అమర్తలూరు మండలాల్లో వరి కోతలను హార్వెస్టర్లతో కోశారు. కోతలు సిద్ధమైన పొలాల్లో కమిలిపోతున్న దృష్ట్యా రైతులు పంటను బయటకు తరలించుకునేందుకు అవస్థలు పడుతున్నారు. రహదారిపైనే ధాన్యం గుట్టలపై పరదాలు కప్పి రక్షించుకునే ప్రయత్నంలో ఉన్నారు. 80వేల ఎకరాల్లో వరి పంట సాగు చేయగా 15నుండి 20శాతం వరకు వివిధ రూపాల్లో కోతలో కోశారు. గత నాలుగు ఏళ్ళుగా పంటలు చేతికి వచ్చే సమయంలో ఇలాంటి ఉపద్రవాలు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఇతర ప్రాంతాల్లో వరి సాగు తక్కువ కావడంతో 75కేజీల బస్తా రూ.1600 నుండి రూ.1700వరకు వ్యాపారస్తులు కొనుగోలు చేస్తున్నారని, దిగుబడులు ఆశిజనకంగా ఉండటంతో రైతులకు ఊరట లభిస్తుందని భావిస్తుండగా తుఫాను ఉపద్రవం ఏమి చేస్తుంధోనని భయోందోళనకు గురౌతున్నారు.

రేపల్లె : బంగాళా ఖాతంలో ఏర్పడు తున్న తుఫాను కోస్తాంధ్రపై ప్రభావం చూపే అవకాశం ఉండటంతో ఎఒ బుష్ రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. రానున్న 24గంటల్లో తుఫానుగా మారనున్నట్లు భారత వాతావరణ కేంద్రం హెచ్చరికల నేపథ్యంలో ఖరీఫ్ సాగు చేసిన రైతులు వరి పంటలను సురక్షితంగా చేసుకునేందుకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులు కోతలను తాత్కాలికంగా నిలపాలని చెప్పారు. కోసిన ధాన్యాన్ని తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించి జాగ్రత్త చేసుకోవాలని తెలిపారు. అత్యవ సరమైన పరిస్థితిలో కోతలు కోయాల్సివస్తే మిషన్ సాయంతో కోసి సురక్షిత ప్రాంతాలకు చేర్చుకోవాలని అన్నారు. తడిసిన వరి పనలపై లీటరు నీటికి 50గ్రాముల ఉప్పును కలిపి పిచికారి చేయాలని సూచించారు. వరి రైతులు కోత కోసి ఉంటే కల్లాలను టార్పొలిన్ పట్టాలతో కప్పి భద్రపర్చుకోవాలని, ధాన్యం ఇళ్లకు తరలించుకోవాలని చెప్పారు. మినుము, పెసర, మొక్కజొన్న, జొన్న పంటలను విత్తుకోవడం ఒక వారం వాయిదా వేయాలని కోరారు. కార్యక్రమంలో ఏడిఏ సయ్యద్ అక్తర్ హుస్సేన్, ఏఆర్ఓ ప్రభాకరరావు, ఎస్‌కె ఆశ పాల్గొన్నారు.

తుఫానుపై రైతులకు సూచనలిస్తున్న ఎఒ బుష్

బిఎల్వోలకు కొత్త జాబితా అందించాలి

ప్రజాశక్తి - పంగులూరు

బిఎల్‌ఒల వద్ద ఓటర్ల జాబితా పరిశీలిస్తున్న కుక్కపల్లి

బిఎల్‌ఓలకు పాత ఓటర్ లిస్టులు పంపడం వలన అందులో ఏఏ ఓట్లు తొలగించింది, ఏఏ ఓట్లు చేర్పించింది లేదని, అందు వలన బిఎల్‌ఓలకు కొత్త ఓటర్ లిస్టులు ప్రభుత్వం వెంటనే అందించాలని టిడిపి మండల మాజీ అధ్యక్షులు కుక్కపల్లి ఏడుకొండలు డిమాండ్ చేశారు. మండలంలోని ముప్పవరం హైస్కూల్లోని 237వ నెంబర్ గల పోలింగ్ బూతుకు వెళ్లి అక్కడ బిఎల్‌ఓ దగ్గర ఉన్న ఓటర్ల లిస్టును ఆయన శనివారం పరిశీలించాడు. బిఎల్‌ఓల దగ్గర అక్టోబర్ 27న ఇచ్చిన ఓటర్ల లిస్టు మాత్రమే ఉందని తెలిపారు. కొత్తగా చేర్పించిన ఓట్లు కూడా కనిపించడం లేదని చెప్పారు. ఈ విషయమై 237నంబర్ బూత్ బిఎల్‌ఓ ముచ్చు సాయి మాట్లాడుతూ తమ బూతులో 1137 ఓట్లు ఉన్నాయని తెలిపారు. అందులో 33మంది మరణించిన ఓట్లు కూడా ఉన్నాయని చెప్పారు. కొత్తగా కొన్ని ఓట్లు చేర్పించినా, అవి కనిపించడం లేదని చెప్పారు. ముప్పవరం గ్రామంలో ఉన్న మూడు పోలింగ్ బూతుల్లో సుమారు 70మంది ఓటర్లు చనిపోయి ఉంటారని తెలిపారు. అవి మళ్లీ లిస్టులో కనిపిస్తున్నాయని చెప్పారు.వెంటనే ప్రభుత్వం కొత్త ఓటర్ లిస్టులను బిఎల్‌ఓలకు అందించాలని ఏడుకొండలు కోరారు.

దేవాలయానికి కుర్చీలు బహుకరిస్తున్న రోటరీ ప్రతినిధులు

రోటరీ ద్వారా కుర్చీల బహూకరణ

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని చెరువుకొమ్ము పాలెంలోని శ్రీ అంకమ్మ తల్లి దేవాలయానికి నిరంతర దాతలు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, రిటైర్డు టెలికం ఎస్‌డిఇ పసుపులేటి ఆంజనేయులు సౌజన్యంతో భక్తుల సౌకర్యార్ధం 20ప్లాస్టిక్ కుర్చీలు శనివారం బహుకరించారు. విద్వాన్ జ్యోతి చంద్ర మౌళి, అధ్యక్షులు మలాది శ్రీనివాసరావు మాట్లాడుతూ దేవాలయాలు, ప్రార్ధనాలయాలు ప్రజల మనోవికాసానికి, తద్వారా సమాజ శాంతికి దోహద పడతాయని అన్నారు. అటువంటి దేవాలయంకు కుర్చీలు బహు కరించిన పుట్టంరాజు శ్రీ రామచంద్రమూర్తి, పసుపులేటి ఆంజనేయులును అభినందించారు. కార్యక్రమంలో రోటరీ సెక్రటరీ చప్పిడి వీరయ్య, పూర్వ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు, షేక్ మొహమ్మద్ రఫీ, నర్రా శ్రీలక్ష్మి, తమ్మన శ్రీనివాసరావు, షేక్ అంజాద్ భాషా, నర్రా గోపాలరావు, చందలూరి కృష్ణ, దేవాలయ నిర్వాహకులు మలాది నటరాజు, ప్రసన్నాంజనేయులు పాల్గొన్నారు.

ఎంఇఒకు సమ్మె నోటీసు అందజేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది

ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సమ్మె నోటీసు

ప్రజాశక్తి - అద్దంకి

ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష ఆధీనంలో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ సమస్యల పరిషా రం కోసం ఎంఇఒలు డి గంగాధర్రావు, బి సుధాకర్రావుకు సమ్మె నోటీసు శనివారం అందజేశారు. ఈనెల 20నుండి జరిగే సమ్మె, 4న కలెక్టరేట్ వద్ద జరుగే ఆవేదన దీక్షకు సంబంధిన మూకుమ్మడి సెలవు గురించి తెలిపినట్లు సిఆర్ఎంటి ఎం రమేష్ బాబు, స్వాములు, సుబ్బయ్య, వీరాంజనేయులు తెలిపారు. గత 3నెలల నుండి జీతాలు రావడంలేదని పేర్కొన్నారు. దీనితో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. సమాన పనికి సమానమేచనం ఇవ్వాలని కోరారు. క్షేత్రస్థాయిలో జరిగే సమగ్ర శిక్ష, ఉద్యోగులకు ఎఫ్‌టిఏ అమలు చేయాలని అన్నారు. పని భారాలు తగ్గించాలని కోరారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.



సురేష్‌కు నియామక పత్రం అందజేస్తున్న గంటా అంజిబాబు

కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా సురేష్

ప్రజాశక్తి - బాపట్ల

కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధిగా కరెద్దుల సురేష్ ను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గంటా అంజిబాబు నియమించారు. స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, మాజీ కేంద్ర మంత్రి జెడి శీలం సూచనల మేరకు కరెద్దుల సురేష్‌ను కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధిగా నియమించినట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ బావుటా తిరిగి ఎగురవేయాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ చీరాల ఇన్‌చార్జి దేవరపల్లి రంగారావు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న జనార్ధన్

'తెలుగుదేశం' గెలుపు అత్యవసరం

మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపు అత్యంత అవసరమని, చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు తెలిపారు. జనం కోసం జనార్ధన్, బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం శనివారం ఒంగోలు మండలం చేజర్లలో ఉత్సాహంగా సాగింది. కార్యక్రమంలో కామేపల్లి శ్రీనివాసరావు, పోలవరపు వెంకట రామయ్య, నలల్మోటు గంగాధర్, గ్రామ కమిటీ అధ్యక్షులు గద్దె కృష్ణ, చేజర్ల పవన్, టి.శేషయ్య, సి.శ్రీనివాసరావు, పసుపులేటి శ్రీనివాస్, మాచవరపు వెంకట శేషయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రసాభాసగా 'సంకల్ప యాత్ర'

బిజెపి నేతల అత్యుత్సాహమే కారణం

ప్రజాశక్తి-కొత్తపట్నం

స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం జరిగిన వికసిత్ భారత సంకల్ప యాత్ర కార్యక్రమం రసాభాసగా మారింది. ఉప సర్పంచ్ పురిని గోపి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. వేదికపైకి బిజెపి నాయకులు రావడంతో ఉప సర్పంచ్ తో పాటు గ్రామ ఎంపీటీసీ రామలింగం వెంకట్రావు వారిని.. మీరెందుకు వేదికపైకి వచ్చారని ప్రశ్నించారు. దీంతో బిజెపి నేతలకు, సిపిఐ నేతలకు మధ్య వాగ్వివాదం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం తమదని, తమ పార్టీదని, దేశం మొత్తం తమదేనని, భారతదేశం మొత్తం తామేనని అన్నారు. ఇక్కడ మీదేమీ లేదని, మీరు నిమిత్తమాత్రులేనని అన్నారు. కలెక్టర్ మమ్మల్ని ప్రతి కార్యక్రమంలో పాల్గొనాలని చెప్పారని పేర్కొన్నారు. ఎంపీటీసీ వెంకటరావు మాట్లాడుతూ ఈ పథకం ప్రభుత్వ పథకం అని, బిజెపిది కాదని ఆయన తెలియజేశారు. బిజెపి పార్టీకి, ఈ కార్యక్రమానికి ఎటువంటి సంబంధం లేదన్నారు. ఈ పథకాలను అమలు చేసే బాధ్యత గ్రామ సర్పంచ్‌దని తెలిపారు. స్థానిక ఎంపీడీవో సుజాత చొరవతో రెండు పార్టీల నేతలూ శాంతించారు. కార్యక్రమంలో తహశీల్దార్ బివి రమణారావు, ఈవో ఆర్ డి బాల చెన్నయ్య, ఏపీఎం రజియా సుల్తానా బేగం, స్థానిక పిహెచ్‌సి డాక్టర్ వైష్ణవి, పురిని గోపి, ఎంపీటీసీ వెంకటరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్యాంగ్‌రేప్ కేసులో

ముగ్గురు నిందితుల అరెస్టు

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండలంలోని బింగినపల్లిలో జరిగిన గిరిజన బాలికపై గ్యాంగ్ రేప్ కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి.. కోర్టులో హాజరుపరిచినట్లు ఒంగోలు డీఎస్పీ వి.నారాయణస్వామిరెడ్డి తెలిపారు. శనివారం రాత్రి శింగరాయకొండ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముగ్గురు యువకులు ప్రతాప్, వంశీ, హరి.. బాలికను బలవంతంగా తీసుకెళ్లి అత్యాచారం చేశారని చెప్పారు. నిందితులను అదుపులోకి తీసుకొని విచారించామన్నారు. బాలికను ఆసుపత్రికి పంపించి.. చికిత్స చేయిస్తున్నామన్నారు. బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్యాంగ్ రేప్‌తో పాటు కిడ్నాప్ కేసు, ఫోక్సో యాక్ట్ కింద కేసులు నమోదు చేశామని చెప్పారు. నిందితులను కందుకూరు జడ్జి ముందు హాజరుపరిచినట్లు తెలిపారు. ఈ కేసులో శింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్ చాకచక్యంగా వ్యవహరించినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. శింగరాయకొండ సర్కిల్ సిబ్బందిని, పోలీస్‌స్టేషన్ సిబ్బందిని కూడా ఆయన అభినందించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

ఎస్‌ఎఫ్‌ఐ మాజీ నాయకులు జి.రమేష్ డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ మాజీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యాలయంలో ఒంగోలు నగర 45వ మహాసభ శనివారం జరిగింది. ఒంగోలు నగరంలోని విద్యారంగ సమస్యలను చర్చించారు భవిష్యత్తులో నిర్వహించాల్సిన కార్యక్రమాలను రూపొందించుకున్నారు. మహాసభలో పాల్గొన్న జి రమేష్ మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంత భవనం లేకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న రమేష్

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వినోద్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందిందన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్, నగర నాయకులు వీరాస్వామి, బాజీ, ఒంగోలులోని పలు విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు.

హింసకు వ్యతిరేకంగా ప్రశ్నిద్దాం: ఐద్వా

ప్రజాశక్తి-పామూరు

సమాజంలో రోజురోజుకీ మహిళలపై పెరిగి పోతున్న హింసకు వ్యతిరేకంగా గొంతు విప్పి.. ప్రశ్ని ద్దామని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్య భవనంలో శనివారం ఐద్వా మండల కమిటీ సమావేశం జి.భానుమతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ డిసెంబర్ 10 మానవ హక్కుల దినోత్సవం వరకు హింస వ్యతిరేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలియజేశారు. జిల్లా అధ్యక్షురాలు ఎస్‌డి.షర్మిల మాట్లాడుతూ మద్యం, మత్తు పదార్థాలు నిషేధించాలని, హింసను అరికట్టాలని డిసెంబర్ 10 వరకు ప్రచార

మాట్లాడుతున్న రమాదేవి

ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలియజేశారు. సమావేశంలో ఐద్వా మండల కార్యదర్శి ఎస్ కే. ఖాధ రున్నీస్సా ఐద్వా నాయకులు జి. కొండమ్మ కె ధనలక్ష్మి, యస్. కె. మస్తాన్ బి ఎస్.డి.రమీజ, ఎ అంకమ్మ, యం.అంజలి, తదితరులు పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి

ఒంగోలు కలెక్టరేట్: శింగరాయకొండ మండలం బింగెనపల్లెలో గిరిజన బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి రమాదేవి డిమాండ్ చేశారు. దిశ వంటి చట్టాలు వచ్చిన ఇటువంటి ఘటనలు అదుపు చేయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

వాయు'గండం'.!

ప్రకాశం, బాపట్ల జిల్లాల రైతాంగాన్ని నిన్నటివరకు వర్షాభావ పరిస్థితులు ఆందోళనక గురిచేయగా నేడు బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ముంచేస్తుందేమోనని రైతులు భయాందోళనకు గురవుతున్నారు. మూడు రోజుల క్రితమే వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రబీ సీజన్‌కు సాగునీరు అందించలేని పరిస్థితులు ఏర్పడ్డా యని ఉన్నతాధికారులు వెల్లడించారు. ఆలస్యంగా ఖరీఫ్‌లో వేసిన వరి పంటను కాపాడుకోవడానికి మాత్రమే పశ్చిమ కష్ణా డెల్టా పరిధిలోని మాగాణి భూములకు వారబందీ విధానంలో సాగునీరు అందిస్తామని చెప్పారు. రబీలో వరి పంటలకు బదులుగా ప్రత్యామ్నా యంగా ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని రైతులకు సూచిం చారు. నాగార్జునసాగర్ కాలువ కింద భూములకు అసలు నీరు ఇచ్చే పరిస్థితులు లేవని స్పష్టం చేశారు. సాగర్, పశ్చిమ కృష్ణా డెల్టా పరిధి లోని ఆయకట్టు భూములలో ప్రత్యా మ్నాయ పంటల కింద పొగాకు, మినుము, పెసలు పంటలు వేసుకోవా లని చెప్పడం జరిగింది. వర్షాభావ పరిస్థితుల కారణంగా పశ్చిమ కష్ణా డెల్టాలో 17 మండలాలలో 3,79,997 ఎకరాలు ఆయకట్టు భూములు సాగులో ఉండగా.. నాగార్జునసాగర్ కాలువ కింద 11 మండలాలలో 1,69,246 ఎకరాలు సాగవుతున్నాయి. ఈ ఏడాది ఖరీఫ్, రబీల్లో ఈ సాగు విస్తీర్ణాన్ని అత్యధికంగా రైతులు కోల్పోయారు. ఇదిలా ఉండగా బంగా ళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా బాపట్ల జిల్లాలో 2.40 లక్షల ఎకరాల్లో సాగు చేసిన వరిపైరు పరిస్థితి అగమ్యగోచరమైంది. భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతున్న క్రమంలో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో వర్షా భావ పరిస్థితులు, భారీ వర్షాలతో వ్యవసాయం ప్రశ్నార్థకమవుతోంది.

వీక్లీ వ్యూ

అవినీతికి పాల్పడుతున్న అధికారులను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని కటకటాల వెనక్కు పంపుతున్నప్పటికీ అవినీతి అధికారుల దందాలు కొనసాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా రెవెన్యూ శాఖలో రైతుల పట్టాదార్ పాసుపుస్తకాల కోసం నగదు ఇవ్వందే పుస్తకాలు ఇచ్చే పరిస్థితి ఉండటం లేదు. ఈ నేపథ్యంలో రెండు రోజుల క్రితం చీమకుర్తి మండలం పల్లామల్లి వీఆర్వో వీరనారాయణ, చీమకుర్తి విఆర్‌ఓ సౌజన్య లంచం తీసుకుంటూ.. ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. చంద్రపాడు గ్రామానికి చెందిన ఓ రైతుకు చెందిన పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేసేందుకు రూ.20 వేలు లంచం డిమాండ్ చేయగా ఒంగోలు ఏసీబీ అధికారులు వల పన్ని విఆర్‌ఒలను పట్టుకున్నారు.

జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమం అధికారులు ఎక్కువ అర్జీదారులు తక్కువ అన్నట్లుగా సాగుతోంది. రాష్ట్రప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా అధికారులు ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న స్పందనతో పాటు ప్రతి బుధవారం, శుక్రవారం జిల్లాలోని ఏదో ఒక మండల కేంద్రంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందుకోసం జిల్లా లోని అన్ని శాఖల అధికారులు అన్ని పనులు పక్కనపెట్టి ప్రత్యేక స్పందన కార్యక్రమానికి హాజరవుతున్నారు. ఇప్పటికే పలు సమస్యలపై ఎన్నోసార్లు అర్జీలు ఇచ్చి ఉన్న క్రమంలో అవి పరిష్కారం కాక , కొన్ని ఆర్థిక అంశాలతో కూడుతున్నవి కావడంతో సమస్య పరిష్కారం కాక అర్జీదారులు చాలా తక్కువ సంఖ్యలో వీటికి హాజరవుతున్నారు. వస్తున్న అర్జీల కంటే హాజరవుతున్న జిల్లా అధికారులే అధికంగా ఉంటున్నారు. అయినప్పటికీ జగనన్నకు చెబుదాం కార్యక్రమం కనుక అధికారులు వచ్చి మమ అనిపిస్తున్నారు.

- ప్రజాశక్తి, బాపట్ల జిల్లా

పథకాలు అందరికీ చేరేలా

అధికారులు సమిష్టిగా కృషి చేయాలి

రాష్ట్ర నోడల్ అధికారి రాహుల్ మాలిక్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు మారుమూల ప్రాంతంలోని గిరిజనులకూ చేరేలా అధికారులు సమిష్టి కృషి చేయాలని రాష్ట్ర నోడల్ అధికారి రాహుల్‌మాలిక్ అన్నారు. వికసిత్ భారత సంకల్ప యాత్ర కార్యక్రమం అమలు తీరుపై శనివారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ఎంపిడిఓలతో ఆయన సమావేశం నిర్వహిం చారు. జిల్లాలో యాత్ర కొనసాగుతున్న తీరుపై జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్‌లు పిపిటి ద్వారా ఆయనకు వివరించారు. రాహుల్ మాలిక్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరాలని

మాట్లాడుతున్న రాష్ట్ర నోడల్ అధికారి రాహుల్‌మాలిక్

తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికీ చేర్చడమే ముఖ్య ఉద్దేశమన్నారు. అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లో పథకాలు వెళ్లరాదని, అర్హులైన వారందరికీ పథకాలను అందించడం అధికారుల బాధ్యతగా ఆయన వివరించారు. వికసిత్ భారత సంకల్ప యాత్ర కార్యక్రమాలను జిల్లాలో 48 గ్రామపంచాయతీలలో నిర్వహించామని కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. 459 పంచాయతీలలో నాలుగు ప్రచార వాహనాలతో ప్రచారం నిర్వహించడా నికి సమగ్ర ప్రణాళిక రూపొందించామన్నారు. పంటలకు పురుగు మందులు పిచికారి చేసే డ్రోన్ యంత్రాలకు రాయితీ పెంచాలని రైతుల అభ్యర్థనలను ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లాలని ఆయన కోరారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, బాపట్ల ఆర్డిఓ జి రవీందర్, డిపిఒ రాంబాబు పాల్గొన్నారు.